News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :194 | ఖమ్మం | గురువారం, ఆగస్టు 20, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



జెన్ జీపై మోదీ సర్కార్

## ఫోకస్

- ప్రతి రోజూ ఓ యూనివర్సిటీకి ఒక కేంద్ర మంత్రి!
- నీట్ పేపర్ లీక్ నిరసనల నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం
- వన్ డే వన్ యూనివర్సిటీ పేరుతో సరికొత్త మాస్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్‌కు ప్లాన్
- యువత సవాళ్లు, ఆకాంక్షల్ని నేరుగా తెలుసుకోనున్న మోదీ ప్రభుత్వం



## మోదీ ప్రభుత్వం యువత భవిష్యత్తును దెబ్బతీస్తోంది

- విద్యార్థుల భవిష్యత్తును మోదీ సర్కార్ నాశనం చేసింది
- యువత కోసం కొత్త రోడ్‌మ్యాప్ కావాలి
- మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు

# హస్తంలో లొల్లి



### రోజుకోరీతిన బహిర్గతమవుతున్న విభేదాలు

- ఏకంగా సీఎం రేవంత్‌ను టార్గెట్ చేసిన మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్
- దీంతో మంత్రి కొండా సురేఖకు నోటీసులు జారీ
- పరకాలలో రేవూరి ప్రకాశ్‌రెడ్డికి వ్యతిరేకంగా పావులు కదుపుతున్న మురళీ వర్గం....
- వనపర్తిలో చిన్నారెడ్డి, మేఘారెడ్డి మధ్య తీవ్రమవుతున్న విభేదాలు
- తుంగతుర్తిలో ఎమ్మెల్యే వర్సెస్ స్థానిక నాయకత్వం
- పార్టీ రాష్ట్ర నాయకత్వాన్ని టార్గెట్ చేస్తున్న మునుగోడు, జడ్చర్ల ఎమ్మెల్యేలు
- గాంధీభవన్ మెట్లెక్కిన పాలకుర్తి, గజ్వేల్ పంచాయితీలు
- అసలు తమకు ప్రాధాన్యమే లేదంటున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్యేలు...
- ఉట్నూరులో ఇన్‌చార్జి మంత్రి ఎదుటే బాహాబాహీకి దిగిన రెండు వర్గాలు
- బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు వచ్చిన చోట్ల పాత కాంగ్రెస్, కొత్త కాంగ్రెస్ పంచాయితీలు
- దాదాపు అన్ని జిల్లాల్లో పార్టీ నాయకుల మధ్య లొల్లి

హైదరాబాద్

అధికార కాంగ్రెస్ పార్టీలో విభేదాలు రోజుకో తీరుగా బహి ర్గతమవుతున్నాయి. మంత్రుల మధ్య సమన్వయ లేమి, తమ శాఖలో జరిగే అంశాలు తమకు తెలియకుండానే జరిగి పోతున్నాయనే అసంతృప్తి, ఒకరి శాఖపై మరో మంత్రి వ్యాఖ్యలు, ఎమ్మెల్యేలు వర్సెస్ మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, పార్టీ ఇన్‌చార్జీలతో సమన్వయ లేమి, పార్టీ కేడర్‌తో ఎమ్మెల్యేల గిల్లి కజ్జాలు, పాత కాంగ్రెస్, కొత్త కాంగ్రెస్ గొడవలు నిరంతరాయంగా వెలుగులోకి వస్తున్నాయి. వీటికి తోడు ఏకంగా పార్టీ రాష్ట్ర నాయకత్వాన్ని, అధిష్టానాన్ని వేలెత్తి చూపుతున్న ఘటనలు, నేరుగా వారికే సవాల్ విసిరే ప్రసంగాలు కూడా కాంగ్రెస్ పార్టీ రాజకీయాలను వేడెక్కిస్తున్నాయి. తుంగతుర్తి, పాలకుర్తి, గజ్వేల్, మునుగోడు, వివరాలు 2లో..



## సరుకు రవాణాకు భారీ ఊతం

- రూ.9,450 కోట్లతో 4 రైల్వే మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం
- 4 రైల్వే మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్
- బంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో 410 కి.మీ. మేర అదనపు రైల్వే లైన్లు

# కొత్త వ్యూహంతో కమలం

- పార్టీ బలోపేతం, సంస్థాగత పునర్నిర్మాణం, నాయకత్వ సర్దుబాట్లు ఇవన్నీ ఒకే దిశలో
- నవంబర్ నుంచి పూర్తి ఫోకస్ వంటివి ముఖ్యమైన అంశాలుగా కొత్త వ్యూహంలో భాగం
- రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేయడానికి, కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి పది మందితో కమిటీ ఏర్పాటు
- తెలంగాణలో బీజేపీ ఇంకా స్థిరమైన సామాజిక, ప్రాంతీయ బలాన్ని సాధించలేదన్న భావనతోనే ఈ కమిటీ పనిచేస్తుంది



హైదరాబాద్

తెలంగాణలో 2028 ఎన్నికల్లో అధికారం సాధించాలనే స్పష్టమైన లక్ష్యంతో బీజేపీ అధిష్టానం కీలక వ్యూహాలకు పదును పెడుతోంది. పార్టీ బలోపేతం, సంస్థాగత పునర్నిర్మాణం, నాయకత్వ సర్దుబాట్లు ఇవన్నీ ఒకే దిశలో కదులుతున్నాయి. ఈ ప్రక్రియలో పది మందితో కమిటీ ఏర్పాటు, జాతీయ కార్యవర్గం నుంచి కొందరు నాయకులను తప్పించడం, నవంబర్ నుంచి పూర్తి ఫోకస్ వంటివి ముఖ్యమైన అంశాలుగా కొత్త వ్యూహంలో భాగంగా ఉన్నాయి. రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేయడానికి, కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి పది మందితో కమిటీని ఏర్పాటు చేశారు. క్షేత్రస్థాయి నుంచి నాయకత్వ వరకు ఉన్న లోపాలను గుర్తించి, నిర్దిష్ట చర్యలు చేపట్టే దిశగా ఈ కమిటీ పని చేస్తుంది. తెలంగాణలో బీజేపీ ఇంకా స్థిరమైన సామాజిక, ప్రాంతీయ బలాన్ని సాధించలేదన్న భావనతోనే ఈ కమిటీ పనిచేస్తుంది బండి సంజయ్, వివరాలు 2లో..



## 2027 ఎన్నికలే లక్ష్యం

- బ్రాహ్మణులను ఆకట్టుకునే పనిలో మాయావతి!
- 2027 యూపీ ఎన్నికలే లక్ష్యంగా బీఎస్పీ వ్యూహరచన
- గతంలో అధికారం తెచ్చిపెట్టిన దళిత–బ్రాహ్మణ ఫార్ములాపై ఫోకస్
- కీలక నేత సతీశ్ చంద్ర మిశ్రాకు పెరిగిన బాధ్యతలు
- ఇటీవలి ఎన్నికల్లో ఘోర పరాభవం నుంచి కోలుకునే ప్రయత్నం

## రాష్ట్రం ఆదాయం కంటే అప్పుల్లోనే ఎక్కువ

- సొంత పన్ను ఆదాయం స్వల్పంగా పెరిగినా రెవెన్యూ వ్యయం 25.58 శాతం ఎగబాకింది
- 4 నెలల్లో రూ.33,729.98 కోట్ల నికర అప్పులు
- వార్షిక నిర్దేశిత రుణసమీకరణలో ఇది 57.70 %
- పెన్షన్ల భారం ఏకంగా 70.61 % పెరుగుదల
- బడ్జెట్ అంచనాలకు పొంతన లేకుండా నిర్వహణ
- జూలై నెల కాగ్ రిపోర్టులో ఆందోళనకర నిజాలు



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ఆదాయం పెరిగినప్పటికీ దానికి మించిన వేగంతో రెవెన్యూ వ్యయం, అప్పులపై ఆధారపడటం పెరిగిపోతున్నది. పన్ను ఆదాయం పెరుగుతున్నంత వేగంగా ప్రభుత్వ ఖర్చులు అదుపులోకి రాకపోవడం ఆర్థిక నిర్వహణలోని లోపాలను ఎత్తిచూపుతున్నది. కాంగ్రెస్ సర్కార్ నాలుగు నెలల్లో రూ.33,729.98 కోట్ల నికర అప్పులు చేసింది. వార్షిక నిర్దేశిత రుణసమీకరణలో ఇది 57.70 శాతం కావడం ఆందోళన కలిగిస్తున్నది. అదే సమయంలో ఆదాయం మాత్రం కేవలం రూ.59,642.62 కోట్ల (24.72 శాతం) మేరకు సమకూరింది. బుధవారం రాత్రి విడుదలైన జూలై నెల వివరాలు 2లో..



## పీఎం కేర్స్ నిధులతో పాఠశాలలను అభివృద్ధి చేయాలి

- పీఎం కేర్స్ నిధులపై అభిజీత్ దీప్కే కీలక వ్యాఖ్యలు
- ఆ నిధులతో వెయ్యికి పైగా హైటెక్ మోడల్ స్కూళ్లు నిర్మించొచ్చన్న సీజేపీ వ్యవస్థాపకుడు
- కనీస సదుపాయాల కోసం దేశంలోని పిల్లలు ఎదురుచూస్తున్నారు

# హస్తంలో లొల్లి



-మొదటిపేజీ తరువాయి

జడ్చర్ల, వనపర్తి, ఎల్బీనగర్... ఇలా రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాల్లో ఏదో ఒక నియోజకవర్గంలో పార్టీ నేతల మధ్య విభేదాలు బయటపడుతూనే ఉన్నాయి. వీటిని పరిష్కరించడం, పార్టీ నేతలను సమన్వయం చేయడంలో రాష్ట్ర పార్టీ పక్షాన ఏం ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి. పార్టీ అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్ల తర్వాత అసమ్మతి స్వరాలు క్రమంగా పెరుగుతున్నాయి. అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువని చెప్పుకునే గ్రాండ్ ఓల్డ్ పార్టీకి తెలంగాణలోని ప్రతి జిల్లాలో ఏదో నియోజకవర్గంలో తలనొప్పులు బహిరంగంగానే బయటపడుతున్నాయి. ఇప్పటికే పాత కాంగ్రెస్, కొత్త కాంగ్రెస్ పేరుతో సతమతమవుతున్న కాంగ్రెస్‌లో తాజా గొడవలు మరింత చిచ్చు రేపుతున్నాయి. వనపర్తి అసెంబ్లీ పరిధిలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి మధ్య విభేదాలు తీవ్రతరమవుతున్నాయి. ఈ విషయంలో ఏకంగా చిన్నారెడ్డికి క్రమశిక్షణా కమిటీ నోటీసులు జారీ చేయాల్సి వచ్చింది. మరోవైపు తుంగతుర్తిలో ఎమ్మెల్యే వర్సెస్ స్థానిక నాయకత్వం పంచాయతీ ఇంకా సమసిపోలేదు. ఇప్పటికే పాలకుర్తి, గజ్వేల్ నియోజకవర్గాల్లోని అంతర్గత గొడవలతో ఫిర్యాదుల మీద ఫిర్యాదులు గాంధీభవన్‌కు చేరాయి. ఈ రెండు నియోజకవర్గాల్లోని నేతలతో పార్టీ క్రమశిక్షణా కమిటీ పలుమార్లు భేటీ అయి విచారణ జరిపింది. అయినా ఇక్కడి పరిస్థితుల్లో ఎలాంటి మార్పు రాకపోవడం గమనార్హం.

### ఆదిలాబాద్‌లో బాహాబాహి

ఎల్బీనగర్ నియోజకవర్గంలో అయితే ఈశ్వరమ్మ యాదవ్, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి వర్గాలు ఏకంగా ఇళ్ల ముందు ఆందోళనల వరకు వెళ్లాయి. వీటితోపాటు ఇటీవల ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరులో జరిగిన జిల్లా పీఏసీ సమావేశంలో ఆదిలాబాద్ స్థానిక నేతలు బాహాబాహీకి దిగారు. దీంతో ఇరువర్గాలకు పీసీసీ షోకాజ్ నోటీసులు జారీ చేయాల్సి వచ్చింది. మరోవైపు అసలు తమకు అటు పార్టీలో, ఇటు ప్రభుత్వంలో ప్రాధాన్యతే లేదని ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్యేలు వాపోతున్నారు. బీజేపీ నేతలు చెప్పిన మాట వింటున్నారే తప్ప తమను పట్టించుకోవడం లేదని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు బహిరంగ వేదికపైనా వ్యాఖ్యానించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. వీటికితోడు బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు వచ్చిన చోట్ల ఈ విభేదాలు నివురుగప్పిన నిప్పులా ఎప్పుడు అవకాశం ఉంటే అప్పుడు బయటపడుతున్నాయి.

ఇటీవల పోచారం శ్రీనివాస్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బుధవారం బాన్సువాడ మాజీ ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి నేతృత్వంలో పార్టీ కార్యకర్తలు నిరసనకు దిగారు. ఎమ్మెల్యేలు, పార్టీ నేతల మధ్య విభేదాలు ఇలా ఉంటే పార్టీ అధిష్టానం నియమించిన డీసీసీ అధ్యక్షుల్లో కొంత మందికి స్థానిక పార్టీ నాయకత్వం అసలు సహకరించడమే లేదు. ఇటీవల కాలంలో ముగ్గురు ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన డీసీసీ అధ్యక్షులను మార్చాలనే నిర్ణయం తీసుకున్నారనే చర్చ కూడా కాంగ్రెస్ పార్టీలో అంతర్గత చర్చకు దారితీస్తోంది. ఇప్పుడు తాజాగా తాజాగా మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో గల్లీ నుంచి ఢిల్లీ వరకు పార్టీ ధిక్కారం ఇటీవలి కాలంలో షరా మామూలే అయిపోయిందనే చర్చ రాష్ట్ర రాజకీయ వర్గాల్లో జరుగుతోంది.

### సీఎంకు నేరుగా అసమ్మతి సెగ

కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి, అసంతృప్తి సహజమే అయినా ఇటీవలి కాలంలో సీఎం రేవంత్‌రెడ్డికి కూడా ఈ సెగ నేరుగానే తగులుతోంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆయన వైఖరిని ఖండిస్తూ, పాలనను వేలెత్తి చూపుతూ, ఆయన తీసుకుంటున్న నిర్ణయాలను తప్పుపడుతూ కొందరు పార్టీ నేతలు బహిరంగ వ్యాఖ్యలు చేస్తుండగా, మరికొందరు పార్టీలోనే అంతర్గతంగా చక్రం తిప్పుతూ రేవంత్‌కు చెక్ పెట్టే పనిలో నిమగ్నమయ్యారు. ముఖ్యంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సీఎం రేవంత్ టార్గెట్‌గానే మాట్లాడుతున్నారు. అధికారంలో ఉన్నవారు వేలకోట్లు సంపాదించుకుంటూ ఇందిరమ్మ ఇళ్ల కోసం రూ.5లక్షలు ఇవ్వడానికి సవాలక్ష నిబంధనలు పెడుతున్నారంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఎవరిని ఉద్దేశించి చేశారన్నది బహిరంగ రహస్యమేనని పార్టీ వర్గాలంటున్నాయి.

ఇక, తనకు తెలియకుండానే రైస్‌మిల్లులపై విజిలెన్స్ విచారణకు ఆదేశించడం గురించి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అంతర్గతంగా పావులు కదిపారని, అందులో భాగంగానే ఇటీవల ఢిల్లీలో జరిగిన పీసీసీ సమన్వయ కమిటీ సమావేశం జరిగిందనే చర్చ పార్టీలో జరుగుతోంది. మరోవైపు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ వ్యాఖ్యలు కూడా ఈ కోవలోనే చర్చనీయాంశమవుతున్నాయి. ఇది కాంగ్రెస్ పార్టీ వల్ల వచ్చిన ప్రభుత్వమని, కీలక నిర్ణయాల్లో పార్టీ జోక్యం ఉంటుందని స్పష్టం చేయడం ద్వారా రేవంత్‌కు చెక్ పెట్టే జాబితాలోకి ఆయన కూడా చేరారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి కూడా అవకాశం దొరికినప్పుడల్లా ప్రభుత్వ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే తాజాగా వరంగల్ జిల్లా మంత్రి కొండా సురేఖ కుమార్తె నేరుగా సీఎం పేరును ఉటంకిస్తూ ఆయనకే నేరుగా సవాల్ విసిరిన నేపథ్యంలో అసలు కాంగ్రెస్ పార్టీలో ఏం జరుగుతోందన్న చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. పార్టీలో ఎవరికీ సరైన పట్టు లేదన్న చర్చ సాగుతోంది.

### మంత్రికి నోటీసులు

సుస్మితా పటేల్ వ్యాఖ్యల నేపథ్యంలో ఆమె తల్లి, దేవాదాయ, అటవీ శాఖల మంత్రి కొండాసురేఖకు పీసీసీ క్రమశిక్షణకమిటీ నోటీసులు జారీ చేసింది. సుస్మిత వ్యాఖ్యలపై మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. అదేవిధంగా మాజీ మంత్రి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డికి కూడా క్రమశిక్షణ నోటీసులు జారీ అయ్యాయి. ఇటీవల వనపర్తిలో చేసిన పార్టీ వ్యతిరేక వ్యాఖ్యలు, ఎమ్మెల్యే మేఘారెడ్డిపై అనుచిత ప్రసంగాల గురించి మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఈ నోటీసుల్లో పార్టీ ఆదేశించింది. ఎల్బీనగర్ నియోజకర్గంలో బీసీ మహిళా నాయకురాలు ఈశ్వరమ్మ యాదవ్‌నుద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన పార్టీ నేత జక్కిడి ప్రభాకర్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు పార్టీ క్రమశిక్షణ కమిటీ ప్రకటించడం గమనార్హం.

# రాష్ట్రం ఆదాయం కంటే అప్పుల్లోనే ఎక్కువ




-మొదటిపేజీ తరువాయి

కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక ప్రకారం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ.58,458.71 కోట్ల మేర అప్పులు సేకరించాలని వార్షిక బడ్జెట్‌లో అంచనా వేసింది. ప్రభుత్వం జూలై నాటికి రూ.33,729.98 కోట్ల రుణాలను సేకరించింది. 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి నాలుగు నెలలు ఏప్రిల్ నుంచి జూలై వరకు వచ్చిన గణాంకాలను గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే.. ప్రభుత్వ ఖజానాపై పెరుగుతున్న ఒత్తిడిని సూచిస్తున్నది. 2026-27 ఏప్రిల్-జూలై మధ్య రాష్ట్రానికి రూ.59,642.62 కోట్ల రెవెన్యూ రాబడి వచ్చింది. నిరుడు ఇదే నాలుగు నెలల్లో వివిధ రాబడి విభాగాల నెలవారీ గణాంకాల మొత్తం సుమారు రూ.50,270.25 కోట్లు. అంటే ఈ ఏడాది రెవెన్యూ రాబడిలో దాదాపు రూ.9,372.37 కోట్ల (18.64 శాతం) పెరుగుదల నమోదైంది. అదే సమయంలో రెవెన్యూ వ్యయం రూ.78,909.45 కోట్లకు చేరింది. గత ఏడాది ఏప్రిల్ -జూలైలో ఇదే వ్యయం సుమారు రూ.62,835.02 కోట్లు. అంటే ఖర్చు రూ.16,074.43 కోట్లు, 25.58 శాతం పెరిగింది. ఆదాయం 18.64 శాతం ఉంటే, ఖర్చు మాత్రం 25.58 శాతం ఉండటం ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ లోపాన్ని ఎత్తిచూపుతున్నది.

### పన్నుల ద్వారా రూ.53 వేల కోట్లు

ప్రభుత్వానికి ప్రధాన ఆదాయ వనరు పన్నులే. జూలై వరకు పన్ను ఆదాయం రూ.53,004.40 కోట్లు. నిరుడు ఏప్రిల్-జూలైలో ఈ మొత్తం సుమారు రూ.48,145.57 కోట్లు. అంటే రూ.4,858.83 కోట్ల మేర, 10.09 శాతం పెరిగింది. అంటే పన్నుల వసూళ్లలో పెద్దగా క్షీణత లేకపోయినా.. ఆ డబ్బు ఎకడికి వెళ్తున్నది అన్నదే ఇప్పుడు కీలక ప్రశ్నగా మారింది. పన్నేతర ఆదాయం ఈ ఏడాది జూలై వరకు రూ.4,274.55 కోట్లు. నిరుడు ఏప్రిల్ -జూలై నెలవారీ మొత్తాలు కలిపితే కేవలం రూ.1,334.21 కోట్లు. అంటే ఒక ఏడాదిలో రూ.2,940.34 కోట్ల మేర, ఏకంగా 220.38 శాతం పెరుగుదల నమోదైంది. గ్రాంట్లు, కాంట్రిబ్యూషన్లు రూ.2,363.67 కోట్లకు చేరాయి. నిరుడు ఇదే కాలంలో సుమారు రూ.790.47 కోట్లతో పోలిస్తే దాదాపు 199 శాతం పెరుగుదల. అయినా ఖర్చుల వేగం పెరుగుదల కారణంగా ఖజానా ఒత్తిడి తగ్గలేదు.

### అప్పులపై ఆధారం

జూలై నాటికి అప్పులు, ఇతర లయబిలిటీస్ (నికర) రూ.33,729.98 కోట్లుగా నమోదయ్యాయి. గత ఏడాది ఏప్రిల్ -జూలైలో ఇదే నాలుగు నెలల నెలవారీ మొత్తాలు సుమారు రూ.24,669.86 కోట్లు. అంటే నికర అప్పుల భారం రూ.9,060.12 కోట్లు, 36.73 శాతం పెరిగింది. బడ్జెట్‌లో 2026-27 ఏడాదికి నికర అప్పులు, ఇతర బాధ్యతల అంచనా రూ.58,458.71 కోట్లు కాగా.. కేవలం నాలుగు నెలల్లోనే 57.70 శాతానికి చేరాయి. ఏడాదిలో నాలుగు నెలలే పూర్తయ్యాయి. ఇంకా ఎనిమిది నెలలు మిగిలి ఉండగానే అప్పులు 60 శాతానికి చేరాయి. ఇది ప్రభుత్వ ఆర్థిక ప్రణాళికపై అవగాహన లేదని స్పష్టంగా తెలియజేస్తున్నది.

### రెవెన్యూ లోటు రూ.19,266.83 కోట్లు

జూలై వరకు రాష్ట్ర రెవెన్యూ రాబడి రూ.59,642.62 కోట్లు కాగా, రెవెన్యూ వ్యయం రూ.78,909.45 కోట్లుగా నమోదైంది. దీంతో తొలి నాలుగు నెలల్లోనే రూ.19,266.83 కోట్ల రెవెన్యూ లోటు నమోదైంది. 2026-27 మొత్తం బడ్జెట్‌లో రెవెన్యూ మిగులు రూ.6,857.76 కోట్లు ఉంటుందని అంచనా వేయగా.. నాలుగు నెలల్లోనే దానికి పూర్తి భిన్నంగా రూ.19,266.83 కోట్ల లోటు నమోదవడం ఆందోళనకరం. వ్యయ విభాగంలో అత్యంత గమనార్హమైన అంశం పెన్షన్ల ఖర్చు. జూలై వరకు పెన్షన్లపై రూ.10,492.35 కోట్లు ఖర్చయ్యాయి. నిరుడు ఏప్రిల్ -జూలైలో ఇదే ఖర్చు సుమారు రూ.6,149.96 కోట్లు. అంటే కేవలం ఏడాదిలో రూ.4,342.39 కోట్ల పెరుగుదల.. 70.61 శాతం ఎగబాకింది. మొత్తం ఏడాది పెన్షన్ బడ్జెట్ రూ.14,736.56 కోట్లు కాగా.. 4నెలల్లోనే 71.20 శాతం ఖర్చయింది. జీతాల ఖర్చూ పెరుగుతున్నది. సిబ్బంది జీతాలు, వేతనాలపై జూలై వరకు రూ.17,874.35 కోట్లు ఖర్చయ్యాయి. నిరుడు ఇదే కాలంలో రూ.15,961.63 కోట్లు. అంటే రూ.1,912.72 కోట్లు, 11.98 శాతం పెరుగుదల నమోదైంది. 2026-27 బడ్జెట్‌లో జీతాల కోసం రూ.48,358.21 కోట్లు కేటాయించగా.. నాలుగు నెలల్లో 36.96 శాతం ఇప్పటికే ఖర్చయింది.

### ఫిసల్ లోటు రూ.33,729.98 కోట్లు

జూలై వరకు మొత్తం రాబడులు రూ.93,388.05 కోట్లు. ఇందులో రెవెన్యూ రాబడితోపాటు మూలధన రాబడులు, ముఖ్యంగా అప్పులు కీలక పాత్ర పోషించాయి. మొత్తం వ్యయం రూ.88,182.10 కోట్లుగా నమోదైంది. అదనంగా రుణాలు, అడ్వాన్సుల పంపిణీ రూ.5,205.95 కోట్లు. ఫలితంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో రెవెన్యూ లోటు రూ.19,266.83 కోట్లు, ఫిసల్ లోటు రూ.33,729.98 కోట్లు, ప్రాథమిక లోటు రూ.23,197.62 కోట్లుగా నమోదయ్యాయి. ప్రభుత్వ ఆదాయం పెరిగిందని చెప్పుకోవడానికి అవకాశం ఉన్నప్పటికీ.. ఆదాయం కంటే వేగంగా వ్యయం పెరుగుతున్నది. పనుల ద్వారా వచ్చే ఆదాయం 10 శాతం పెరిగితే, రెవెన్యూ వ్యయం 25.58 శాతం పెరిగింది. నికర అప్పులు 36.73 శాతం పెరిగాయి. పెన్షన్ల భారం ఏకంగా 70.61 శాతం పెరిగింది. ఏడాది బడ్జెట్‌తో పోలిస్తే నాలుగు నెలల్లోనే అప్పులకు 57.70 శాతం, పెన్షన్లకు 71.20 శాతం, సబ్సిడీలకు 43.47 శాతం కేటాయింపులు వినియోగమయ్యాయి. ప్రభుత్వం ఇకపై ఎంత ఆదాయం వచ్చింది అన్నదానికే పరిమితం కాకుండా.. అందులో ఎంత శాతం అప్పుల ద్వారా వచ్చింది? ఎంత మొత్తం ఉత్పాదక ఆస్తుల సృష్టికి వెళ్తున్నది? ఎంత మొత్తం జీతాలు, పెన్షన్లు, వడ్డీలు, సబ్సిడీలకే కరిగిపోతున్నది? అనే ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సిన అవసరం ఉన్నదని ఆర్థిక నిపుణులు కోరుతున్నారు.

**కాగ్ గణాంకాల ప్రకారం..జూలై నాటికి రాష్ట్ర ఆదాయ వ్యయాలు (రూ.కోట్లలో) శాతం**

రెవెన్యూ రాబడి: 59,642.62 24.72
పన్ను రాబడి: 53,004.40 29.22
పన్నేతర ఆదాయం: 4,274.55 11.96
కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లు: 2,363.67 9.78
ఓపెన్ మార్కెట్ రుణాలు: 33,729.98 57.70
మొత్తం రాబడులు: 93,388.05 31.00
రెవెన్యూ వ్యయం: 78,909.45 33.66
మూలధన వ్యయం: 9,272.65 19.62
రెవెన్యూ లోటు:-19266.83 -280.95
ద్రవ్యలోటు: -33729.98 57.70

## కొత్త వ్యూహంతో కమలం



-మొదటిపేజీ తరువాయి

కె. లక్ష్మణ్, డీకే అరుణలను జాతీయ కార్యవర్గం నుంచి తప్పించడం కేవలం పరిపాలనా మార్పు కాదు. పార్టీ వర్గాల ప్రకారం ఇది తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించే వ్యూహంలో భాగం. జాతీయ స్థాయి బాధ్యతల నుంచి విముక్తి చేయడం ద్వారా వారిని రాష్ట్ర స్థాయి పనులపై పూర్తి శ్రద్ధ పెట్టే అవకాశం కల్పించింది. ఇది అంతర్గత సమతుల్యతను కాపాడుతూ, రాష్ట్ర కార్యాచరణను వేగవంతం చేసే ప్రయత్నంగా పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.నవంబర్ నుంచి తెలంగాణపై బీజేపీ పూర్తి దృష్టి పెట్టనుంది. ఈ సమయంలో రాష్ట్ర కమిటీలో బండి సంజయ్, ఈటల రాజేందర్‌లకు కీలక బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని సమాచారం. ఇది అనుభవజ్ఞులైన నాయకులను ముందుకు తీసుకువచ్చి, సంస్థాగతంగా, రాజకీయంగా బలమైన బృందాన్ని తయారు చేస్తుంది. 2023 ఎన్నికల అనుభవాలను పరిగణనలోకి తీసుకుని, మరింత సమన్వయంతో కార్యాచరణ సాగించాలన్న ప్రణాళికతో ముందుకెళ్తోంది.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్ఎస్ ప్రతిపక్ష పాత్ర, బీజేపీ మూడో స్థానంలో ఉంది.

2028 ఎన్నికల నాటికి త్రిముఖ పోరులు బిజెపిని ముందు నిలిపేలా అధిష్టానం వ్యూహాత్మకంగా పావులు కలుగుతుంది. బీజేపీకి ఇంకా విస్తృత సామాజిక బేస్, స్థిరమైన నాయకత్వం, స్థానిక సమస్యలపై స్పష్టమైన ప్రత్యామ్నాయం అవసరం. 10 మెన్ కమిటీ, నాయకత్వ సర్దుబాట్లు, నవంబర్ నుంచి పూర్తి ఫోకస్.. ఇవన్నీ దీర్ఘకాలిక ప్రణాళికలో భాగంగా కనిపిస్తున్నాయి. 2028 లక్ష్యం చాలా దూరంగా ఉన్నప్పటికీ, ఇప్పటి నుంచే సంస్థాగత పునాదులు వేయాలనేది అధిష్టానం ఆలోచన.బీజేపీ తెలంగాణలో కేవలం ప్రతిపక్ష పాత్రకే పరిమితం కాకుండా, అధికార పార్టీగా మార్చాలని స్పష్టమైన లక్ష్యంతో అధినాయకత్వం చర్యలు చేపట్టింది. ఎందుకు అవసరమైన వ్యూహాలతో ముందుకు కదులుతోంది. ఈ వ్యూహాలు ఎంతవరకు విజయవంతమవుతాయో రాబోయే రోజుల్లో స్పష్టత వస్తుంది.

## రూ.వందలోపే ఒక్కరోజులో చుట్టి రావొచ్చు!



దైనందిన జీవితంలో రొటీన్‌కు భిన్నంగా వీకెండ్స్‌లో ఎక్కడికైనా వెళ్లాలని అనుకుంటున్నారా? ఎక్కువ ప్రయాస పడకుండా, తక్కువ ఖర్చుతోనే ప్రయాణం చేస్తూ కొత్త ప్రదేశాలను చూడాలని కోరుకుంటున్నారా? అయితే మీ బైక్‌లు, కార్లను పక్కన పెట్టాల్సిందే! మన రైల్వే వ్యవస్థను ఉపాయంగా వినియోగించుకోగలిగితే రాష్ట్ర నలుమూలల్లోని ప్రకృతి అందాలు, చారిత్రక కోటలు, పర్యాటక ఆకర్షణలను తక్కువ ఖర్చుతోనే త్వరగా సందర్శించవచ్చు.

### రూ.వందతోనే వెళ్లి రావొచ్చు!

వరంగల్, హనుమకొండ జిల్లాల్లోని ఆధ్యాత్మిక, చారిత్రక వారసత్వ కట్టడాలను వీక్షించి ఒకేరోజు విభిన్న అనుభూతులు పొందొచ్చు. ఇక్కడికి వెళ్లడానికి సికింద్రాబాద్ నుంచి కాజీపేట లేదా వరంగల్‌కు వెళ్లే ట్రైన్ టికెట్ ధర రూ.50 కంటే తక్కువగానే ఉంటుంది. ప్రయాణానికి సుమారు రెండున్నర గంటల సమయం పడుతుంది. ఉదయం వేళల్లో కృష్ణా ఎక్స్‌ప్రెస్, శాతవాహన ఎక్స్‌ప్రెస్ రైళ్లు అందుబాటులో ఉన్నాయి. అక్కడికి చేరుకున్నాక ఆటో, క్యాబుల ద్వారా హనుమకొండలోని వేయి స్తంభాల గుడి, భద్రకాళి ఆలయం, వరంగల్ ఖిల్లాను సందర్శించవచ్చు. విశాఖపట్నం, విజయవాడ నుంచి హైదరాబాద్?కు వచ్చే రైళ్లు ప్రతి గంటకూ అందుబాటులో ఉంటాయి. దీంతో రాత్రి వేళల్లో తిరుగు ప్రయాణం చేయడానికి కూడా సులభమవుతుంది.

### ట్రెక్కింగ్, ఫొటోగ్రఫీకి కేరాఫ్

హైదరాబాద్‌కు సమీపంలో, తక్కువ ఖర్చుతో సాహసోపేతమైన ట్రెక్కింగ్ ఎక్స్ పీరియన్స్ చేయాలనుకునే యువతకు భువనగిరి ఒక అద్భుతమైన ఎంపిక. సికింద్రాబాద్ జంక్షన్ నుంచి భువనగిరి స్టేషన్‌కు కేవలం 45 కిలోమీటర్లు దూరం మాత్రమే. జనరల్ క్లాస్ టికెట్ ధర రూ.30 నుంచి రూ.45 మధ్య ఉంటుంది. ప్రయాణానికి కేవలం 35 నుంచి 45 నిమిషాలు పడుతుంది. ఉదయాన్నే కృష్ణా ఎక్స్‌ప్రెస్ లేదా ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో వెళ్లొచ్చు. భువనగిరి రైల్వే స్టేషన్‌లో దిగిన తర్వాత కోట బేస్? కేవలం ఒక కిలోమీటర్ దూరంలోనే ఉంటుంది. 300 అడుగుల ఎత్తు ఉండే ఈ భారీ ఏకశిలా కొండను ఎక్కడం ఒక అద్భుతమైన అనుభూతినిస్తుంది. కొండ పైనుంచి కనిపించే దృశ్యాలు, చుట్టూ ఉన్న పచ్చదనం, నిజాం కాలం నాటి కోటలు, రాతి గోడలు ఫొటోగ్రఫీకి కేరాఫ్? అడ్రస్?గా నిలుస్తున్నాయి. తిరుగు ప్రయాణంలో గోల్కొండ ఎక్స్‌ప్రెస్ లేదా లోకల్ మెమూ ట్రైన్?లో సాయంత్రం కల్లా హైదరాబాద్ చేరుకోవచ్చు.

### బిద్రీవేర్ వస్తువులు ప్రత్యేక ఆకర్షణ

నాంపల్లి లేదా సికింద్రాబాద్ నుంచి బీదర్‌కు టికెట్ ధర రూ.50లోపే ఉంటుంది. ప్రయాణానికి సుమారు 3.15 గంటల సమయం పడుతుంది. ఉదయాన్నే నాంపల్లి నుంచి మచిలీపట్నం-బీదర్ ఎక్స్‌ప్రెస్ అందుబాటులో ఉంటుంది. బీదర్ రైల్వే స్టేషన్ నుంచి కేవలం 3 కిలోమీటర్ల దూరంలో బహమనీ సుల్తానుల కాలం నాటి బీదర్ కోట, రంగీన్ మహల్?ను సందర్శించవచ్చు. ఈ కోట నిర్మాణ శైలి, భారీ ఫిరంగులు ఆనాటి వైభవాన్ని కళ్లకు కట్టినట్లు చూపిస్తాయి. ఇక్కడ సంప్రదాయ 'బిద్రీవేర్' లోహపు హస్తకళా వస్తువులు కొనుగోలు చేయడం ఓ స్పెషల్ అట్రాక్షన్. తిరుగు ప్రయాణం కోసం సాయంత్రం ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ అందుబాటులో ఉంటుంది.

రూ.40తో వికారాబాద్ చేరుకోవచ్చు

సికింద్రాబాద్ లేదా నాంపల్లి స్టేషన్ల నుంచి వికారాబాద్ జంక్షన్‌కు జనరల్? టికెట్ ధర కేవలం రూ.40 మాత్రమే. గంటన్నరలో అక్కడికి చేరుకోవచ్చు. శంకరపల్లి, గొల్లగూడ మీదుగా రైలు వెళ్తున్నప్పుడు కిటికీ పక్కన కూర్చున్న ప్రయాణికులకు చల్లని గాలులు, పచ్చని పొలాలు, చెట్లతో ప్రకృతి సోయగాలు స్వాగతం పలుకుతాయి. వికారాబాద్ జంక్షన్‌లో దిగిన తర్వాత స్థానిక ఆటోలు లేదా ఆర్టీసీ బస్సుల ద్వారా కేవలం 15 నిమిషాల్లో అనంతగిరి కొండలను చేరుకోవచ్చు.

### ప్రతి గంటకో రైలు వెళ్తుంది

అనంతగిరి కొండలపై ఉన్న అనంత పద్మనాభ స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రశాంతమైన వాతావరణంలో గడపవచ్చు. అటవీ ప్రాంతంలో ట్రెక్కింగ్, కోట్‌పల్లి రిజర్వాయర్‌లో కయాకింగ్ చేయడం ఇక్కడి అదనపు ఆకర్షణలు. ఉదయం వేళ సికింద్రాబాద్ స్టేషన్ నుంచి పల్నాడు ఎక్స్‌ప్రెస్, రాయలసీమ ఎక్స్‌ప్రెస్ అందుబాటులో ఉంటాయి. వీటితో పాటు మధ్యాహ్నం వరకు ప్రతి గంటకు ప్యాసింజర్, ఇంటర్‌సిటీ రైళు నడుస్తాయి. తిరుగు ప్రయాణం కోసం సాయంత్రం వేళలో కృష్ణా ఎక్స్‌ప్రెస్, మన్మాడ్ ఎక్స్‌ప్రెస్, స్థానిక ప్యాసింజర్ రైళ్లు అందుబాటులో ఉంటాయి.

## ధర్మసాగర్ చెరువు నక్కల తూమ్ గేట్లు ఎత్తి రైతులకు సాగునీరు వదిలిన స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**సీకే న్యూస్ ఆగస్టు 19 బుధవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**ధర్మసాగర్ రైతులందరికీ సాగునీటి కష్టాలు తీర్చాలని దృఢ సంకల్పంతో స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధర్మసాగర్ రిజర్వాయర్ లోని నక్కల తూము గేట్ల నుండి సాగునీరు విడుదల చేశారు.ధర్మసాగర్ రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ, ధర్మసాగర్ రైతులకు ఎంతో ఆనందంగా ఉంది అనుకుంటున్నాను ఎదురుచూస్తున్న రైతులకు ఊరట లభించింది.రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతం ఉన్న కాలువల పరిధిలో వానాకాలం పంటలకు నీటిని సద్వినియోగం చేసుకోవాలని కడియం శ్రీహరి సూచించారు. యాసంగి నాటికి కాలువల అభివృద్ధికి అవసరమైన అంచనాలు సిద్ధం చేసి, పనులు చేపట్టి రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తామని స్పష్టం చేశారు.వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. నక్కల తూము గేట్లు ఎత్తడంతో పంటలకు సాగునీటి భరోసా లభించిందని రైతులు హర్షం వ్యక్తం రైతులందరూ ఒకచోట గుమిగుడి మీరు ఒక కమిటీని ఏర్పాటు చేసుకొని ఈ కాల్వల్ ద్వారా ప్రతి పొలంకు నీరు అందేలా పనులు చేసి అందరూ సస్యశ్యామలంగా పంటలు పండించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి, ఏనుమాముల మార్కెట్ డైరెక్టర్ బొడ్డు ప్రదీప్ కుమార్, కాంగ్రెస్ పార్టీ హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రపు ప్రసాద్, వివిధ గ్రామాలకు సంబంధించిన సర్పంచులు ,మాజీ ఎంపీటీసీలు ,ధర్మసాగర్ వార్డు మెంబర్లు ,తహసీల్దార్ బావుసింగ్, ఎంపీడీవో అనిల్‌కుమార్, ఇరిగేషన్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# కోయిల్ సాగర్ నుంచి కుడి, ఎడమ కాలువలకు సాగునీటి విడుదల



**సీకే న్యూస్ ప్రతినిధి -- దేవరకద్ర:**దేవరకద్ర నియోజకవర్గం: దేవరకద్ర మండలంలోని కోయిల్ సాగర్ ప్రాజెక్టు నుంచి కుడి, ఎడమ కాలువల ద్వారా దిగువకు సాగునీటిని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (+వీ=) విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కోయిల్ సాగర్ రిజర్వాయర్‌లో ప్రస్తుతం 0.9 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని, ఇందులో తాగునీటి అవసరాల కోసం 0.6 టీఎంసీల నీటిని కేటాయించినట్లు తెలిపారు. ఆయకట్టు పరిధిలోని చెరువులను నింపడంతో పాటు బోర్లు రీచార్జ్ అయ్యేలా మొదటి విడతగా కాలువలకు నీటిని విడుదల చేసినట్లు చెప్పారు.సాధారణంగా కాలువలకు నీటిని విడుదల చేయాలంటే రిజర్వాయర్‌లో కనీసం 1.5 టీఎంసీల నీరు ఉండాల్సి ఉంటుందని, అయితే ప్రస్తుత నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకుని చెరువుల నింపుదల, బోర్ల రీచార్జ్ కోసం నీటిని విడుదల చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.నీళ్లు వస్తున్నాయనే ఉద్దేశంతో రైతులు కొత్తగా తుకాలు వేయవద్దని, ప్రస్తుత పరిస్థితుల్లో ఆరుతడి పంటల వైపే మొగ్గు చూపాలని సూచించారు.అదేవిధంగా ఉంద్యాల పంప్‌హౌస్ నుంచి రెండు మోటార్ల ద్వారా కోయిల్ సాగర్‌కు నీటిని తరలిస్తున్నట్లు తెలిపారు. వారం రోజుల అనంతరం రిజర్వాయర్‌లో నీటి మట్టాన్ని పరిశీలించి, అందుబాటులో ఉన్న నీటి ఆధారంగా సాధ్యమైనంత మేర రైతులకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనంతరం చిన్నచింతకుంట మండలం లాల్‌కోట గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాల్గొని, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.

## టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసులు



**సీకే న్యూస్ ప్రతినిధి వనపర్తి జిల్లా** హైదరాబాద్, ఆగస్టు 19: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) క్రమశిక్షణ కమిటీ పలువురు కాంగ్రెస్ నేతలకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది.వనపర్తికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి. చిన్నారెడ్డికి కూడా క్రమశిక్షణ కమిటీ నోటీసులు జారీ చేసినట్లు సమాచారం.అదేవిధంగా మంత్రి కొండా సురేఖకు కూడా టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసులు ఇచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి రేవూరి ప్రకాశ్ రెడ్డిపై కొండా సుష్మిత చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో వివరణ కోరినట్లు తెలుస్తోంది.నోటీసులు అందుకున్న వారు మూడు రోజుల్లోగా తమ వివరణను సమర్పించాలని టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఆదేశించినట్లు సమాచారం.

ఈ పరిణామం కాంగ్రెస్ పార్టీలో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

# దివ్యాంగులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**ట్రై మోటార్ సైకిళ్ల పంపిణీలో మంత్రి పొంగులేటి**



**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఆగస్టు 19 2026**: దివ్యాంగుల సంక్షేమంతో పాటు వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం కూసుమంచిలోని తన క్యాంపు కార్యాలయం వద్ద అర్హులైన దివ్యాంగులకు ప్రభుత్వం వంద శాతం సబ్సిడీపై సమకూర్చిన త్రీ వీలర్ (ట్రై మోటార్) సైకిళ్లను మంత్రి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దివ్యాంగులు ఎవరిపైనా ఆధారపడకుండా స్వశక్తితో జీవించేందుకు అవసరమైన సహాయ ఉపకరణాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. రవాణా సౌకర్యాన్ని సులభతరం చేయడంలో ట్రై మోటార్ సైకిళ్లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.

దివ్యాంగత్వాన్ని వైకల్యంగా భావించకుండా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని మంత్రి పిలుపునిచ్చారు. పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తే జీవితంలో సాధించలేనిది ఏదీ లేదని పేర్కొన్నారు. దివ్యాంగులు స్వయం సమృద్ధి సాధించి సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి దివ్యాంగుడికి ప్రభుత్వ పథకాలు, పింఛన్లు, ఇతర సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, దివ్యాంగ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## గుడిసెలు లేని గూడేంలు తయారు చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం



**అదిలాబాద్ జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి..**

ఆదివాసి, గిరిజన గుడాలలో మౌలిక వస్తువుల కల్పన కోసం కృషి చేస్తా

ఐటీడీఏ ద్వారా మరిన్ని ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా జిల్లా ఇన్చార్జ్ మంత్రికి విన్నవిస్తాలి

బోథ్ మండలంలోని పలు గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేసిన మాజీ ఎంపీ సోయం బాపూరావు

గిరిజన ఆదివాసి గ్రామాలలో గుడిసెలు లేకుండా పట్టణాలతో పోటీపడే విధంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని మాజీ ఎంపీ సోయం బాపూరావు పేర్కొన్నారు

బోథ్ మండలంలోని అందూర్, మందబోగుడ, నాగపూర్ గ్రామాలలో పర్యటించారు ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా నాగపూర్ గ్రామానికి రోడ్డు సౌకర్యంతో పాటు రేషన్ షాపు ఏర్పాటుకు కృషి చేస్తానని, మందబోగుడ గ్రామంలో గ్రామానికి బీటీ రోడ్డు, సిసి రోడ్లు, కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని, గ్రామపంచాయతీ కార్యాలయం, అంగన్వాడి భవనం త్వరలో నిర్మిస్తామని,అందుర్ గ్రామంలో 25 ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తానని, గ్రామానికి ఆనుకొని ఉన్న వాగు నీళు ఊరిలోకి రాకుండా రిటైనింగ్ వాల్ ఏర్పాటు కృషి చేస్తానని హామీ ఇచ్చారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు గుడిసెల్లో నివసిస్తున్న పేద ప్రజలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా కృషి చేస్తున్నామని, ఆదివాసి గ్రామాలలో కనీస మౌలిక వస్తువుల కల్పనకు జిల్లా ఇన్చార్జి మంత్రితో మాట్లాడి సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు

రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో సిసి రోడ్లు, వివో బిల్డింగులు, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుంటే తామేదో చేసినట్టుగా కొందరు తమ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు గిరిజన గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ తోటే సాధ్యమవుతుందని ఆదివాసి సాంస్కృతి సాంప్రదాయాలు కాపాడటానికి ముఖ్యమంత్రి గారు చొరవ చూపుతున్నారని త్వరలోనే ప్రతి ఆదివాసి గుడేనికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నరసయ్య, బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, బోథ్ మండల అధ్యక్షుడు మెరుగు భోజన్న, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, మాజీ ఎంపిటిసి చట్ల ఉమేష్, సర్పంచులు అందూర్ సర్పంచ్ పెందుర్ పృథ్వీరాజ్, నక్కలవాడా సర్పంచ్ అడప నవీన్ కుమార్, కుచ్లాపూర్ గ్రామ సర్పంచ్ మైలి నారాయణ, నాగపూర్ గ్రామ సర్పంచ్ దేవరావ్,ఇచ్చోడా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జలై జాకు, సోనాల మండల అధ్యక్షులు గాజుల పోతన్న, సీనియర్ నాయకులు షేక్ అబూద్, మహమ్మద్, అబ్రార్, ఆదివాసీ నాయకులు మడావిజలపతి, దేవదాస్ చౌహాన్, పెందూర్ గంగాధర్, మడావి లక్ష్మణ్, ఆత్రం అనిల్, మారుతి, నాగపూర్ గ్రామ ఉపసర్పంచ్ ప్రభాకర్, రాజేష్ , నియోజకవర్గ నాయకులు జల్కే పాండురంగ, శ్రీకాంత్ రెడ్డి, అచ్చుతానంద రెడ్డి, మల్లేష్, కుంటా ప్రవీణ్ రెడ్డి, కిషన్, రవి, రాజు రెడ్డి, ముఖ్య నాయకులు, గ్రామ పటేన్లు, మహాజన్, దేవర, నాయక్, గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## నకిలీ నంబర్ ప్లేట్ వినియోగించిన కారుపై కేసు నమోదు.. నిందితుడి అరెస్ట్



**ఆదిలాబాద్ జిల్లా, సీకే న్యూస్ ప్రతినిధి**

నకిలీ నంబర్ ప్లేట్లు అమర్చిన వారిపై కఠిన చర్యలు తప్పవు అదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి

బోథ్ మండలం సోనాల గ్రామ శివారులో బజార్‌హత్నూర్ రోడ్డుపై పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో నకిలీ నంబర్ ప్లేట్‌తో తిరుగుతున్న కారును గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు ఖా 01 ఖీజీ 4178 నంబర్‌తో ఉన్న స్విఫ్ట్ డిజైర్ కారును తనిఖీ చేయగా, ఇంజిన్, ఛాసిస్ నంబర్ల ఆధారంగా అసలు రిజిస్ట్రేషన్ నంబర్ ఖా 02 ఖీజీ 4178గా గుర్తించారు.

వాహనానికి నకిలీ నంబర్ ప్లేట్ అమర్చి అసలు గుర్తింపును దాచిన కడెం రాజు (40) ను అరెస్ట్ చేసి, కారును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. నకిలీ నంబర్ ప్లేట్లు వినియోగించడం చట్టవిరుద్ధమని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి హెచ్చరించారు.

అలాగే సోనాల గ్రామంలో నిర్వహించిన కార్డెన్ అండ్ సెర్చ్‌లో నంబర్ ప్లేట్లు లేని 15 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని, సంబంధిత వాహనదారులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

కొందరు వాహనదారులు కావాలని నంబర్ ప్లేట్లు తీసివేసి చలాన్లను తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని, ఇలా చేయడం చట్ట వ్యతిరేకం, నంబర్ ప్లేట్లు లేకుండా తిరగడం చట్ట విరుద్ధమని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోథ్ సీఐ డి గురు స్వామి, ఎస్ఐ వి పురుషోత్తం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దాసరపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం: పేదల సొంతింటి కల సాకారం...



**మల్దకల్ ఆగస్టు 19: సి కె న్యూస్ ప్రతినిధి..** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని దాసరపల్లి గ్రామంలో సర్పంచ్ వెంకటేష్ ఆధ్వర్యంలో నూతన్ గృహప్రవేశానికి జోగులాంబ గద్వాల జిల్లా శాసనసభ్యులు బండ్ల కృష్ణమారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపుతోంది. దాసరపల్లి గ్రామానికి చెందిన ఇందిర మహిళా సంఘం సభ్యురాలు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం స్థానికంగా అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు స్థానిక శాసనసభ్యులు (ఎమ్మెల్యే) ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి నూతన గృహాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా లబ్ధిదారురాలైన మహిళా కుటుంబానికి ఎమ్మెల్యే నూతన వస్త్రాలు బహూకరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల ఆత్మగౌరవాన్ని పెంచేందుకే ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తీసుకొచ్చిందని పేర్కొన్నారు. సొంత స్థలం ఉండి ఇల్లు లేని పేద మహిళల పేరు మీద ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని వివరించారు.

పేదల సొంతింటి కలను నిజం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గ్రామంలో అర్హులైన మిగిలిన లబ్ధిదారులందరికీ దశలవారీగా ఇళ్లను మంజూరు చేస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఇందిర మహిళా సంఘాల ప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని లబ్ధిదారులకు అభినందనలు తెలిపారు.

# షాద్‌నగర్ డివిజన్‌లో నలుగురు ఎస్సైల బదిలీ

- షాద్‌నగర్ కొందుర్గ కేశంపేట్ జిల్లాడు చౌదరిగూడెం ఎస్సైలు బదిలీ
- ఒకేసారి బదిలీలు.. పోలీసు శాఖలో చర్చనీయాంశం



**షాద్నగర్ నియోజకవర్గం సికే న్యూస్ ప్రతినిధి ఆగస్టు 19**

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ డివిజన్‌లో నలుగురు ఎస్సైలు బదిలీ అయ్యారు. బుధవారం సాయంత్రం ఉన్నతాధికారులు బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు. షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సుశీల బదిలీపై నందిగామ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. కొందుర్గు ఎస్సైగా పనిచేస్తున్న రవీందర్ నాయక్ బదిలీపై చేవెళ్ల పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. జిల్లేడు చౌదరిగూడ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న విజయ్ షాబాద్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. కేశంపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న రాజ్‌కుమార్‌ను ఫ్యూచర్ సిటీ కమిషనరేట్‌కు అటాచ్ చేశారు. ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి షాద్‌నగర్ డివిజన్ వచ్చిన తర్వాత ఒకేసారి నలుగురు ఎస్సైలు బదిలీ కావడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. దీంతో పోలీసు శాఖ వర్గాల్లో ఈ బదిలీలు చర్చనీయాంశంగా మారాయి. కాగా, బదిలీ అయిన ఎస్సైల స్థానాల్లో ఎవరిని నియమిస్తారనే విషయం ఇంకా వెల్లడికాలేదు

# ప్రిన్సిపల్ హత్యకేసులో విద్యార్థులే హంతకులు



**నల్లగొండ జిల్లా సీకే న్యూస్ జిల్లా ప్రతినిధి**
నల్లగొండలో సంచలనం సృష్టించిన ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్య కేసులో ముగ్గురు మైనర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. విచారణలో నిందితులు మృతురాలు పనిచేసిన పాఠశాలకు చెందిన విద్యార్థులేనని గుర్తించినట్లు తెలుస్తోంది.

**గంజాయి సేవిస్తుండగా పట్టుబడటమే కారణమా?**
కొన్ని రోజుల క్రితం ముగ్గురు విద్యార్థులు గంజాయి సేవిస్తుండగా రూపారెడ్డి కంటపడినట్లు సమాచారం. దీంతో ఆమె వారిని మందలించడంతో పాటు, వారు గంజాయి సేవిస్తున్న సమయంలో తీసిన ఫొటోలు, వీడియోలను రికార్డు చేసినట్లు తెలుస్తోంది. ఈ విషయం తల్లిదండ్రులు లేదా పోలీసులకు చేరుతుందనే భయంతోనే హత్యకు పథకం వేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

**మాస్కులు, గ్లౌజులతో ఇంట్లోకి ప్రవేశం**
పథకం ప్రకారం మాస్కులు, హ్యాండ్‌గ్లౌజులు ధరించిన ముగ్గురు మైనర్లు రూపారెడ్డి ఇంట్లోకి ప్రవేశించినట్లు దర్యాప్తులో గుర్తించినట్లు సమాచారం. అనంతరం కత్తితో దాడి చేసి హత్య చేసినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైనట్లు తెలుస్తోంది. ఇంట్లోకి ప్రవేశించినప్పటి నుంచి కేవలం తొమ్మిది నిమిషాల్లోనే హత్య చేసి అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు పోలీసులు గుర్తించినట్లు సమాచారం.
ఐఫోన్,నగదు అపహరణ హత్య అనంతరం రూపారెడ్డికి చెందిన ఐఫోన్‌తో పాటు కొంత నగదును నిందితులు తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. సీసీటీవీ ఫుటేజీ, ఇతర సాంకేతిక ఆధారాలను పరిశీలించిన పోలీసులు ముగ్గురు మైనర్లను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.
గంజాయి అలవాటు, ప్రిన్సిపల్ చేసిన మందలింపు, తమకు సంబంధించిన.ఫొటోలు--వీడియోలు బయటపడతాయనే భయమే ఈ దారుణ హత్యకు కారణమై ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.

## గంజాయి అక్రమ రవాణాకు చెక్.. 9.520 కిలోలు స్వాధీనం



**సీకే న్యూస్, ఆగస్టు 19 --- ఇల్లందు ప్రతినిధి:** ఒడిశా నుంచి సూర్యాపేటకు స్కూటీపై అక్రమంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తిని టేకులపల్లి పోలీసులు పట్టుకున్నారు. అతని వద్ద నుంచి 9.520 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ.4.76 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.
పోలీసుల వివరాల ప్రకారం.. ఈ నెల 18న సాయంత్రం 4.30 గంటల సమయంలో టేకులపల్లి ఎస్ఐ కె. తిరుపతి ఆధ్వర్యంలో పోలీసులు సూర్యాపేట టోల్‌గేట్ సమీపంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో నంబర్ ప్లేట్ తొలగించి అనుమానాస్పదంగా వస్తున్న స్కూటీని గుర్తించి, అందులో ప్రయాణిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. స్కూటీ డిక్కీని తనిఖీ చేయగా గంజాయి బయటపడింది.
పట్టుబడిన వ్యక్తిని ఒడిశా రాష్ట్రం మల్కాన్గిరి జిల్లా కలిమెల మండలం గుముక గ్రామానికి చెందిన 46 ఏళ్ల తపన్ మండల్గా గుర్తించారు. పోలీసుల విచారణలో అతడు సరఫరాదారు (ఏూ-2) నుంచి గంజాయిని తీసుకుని సూర్యాపేటలోని స్వీకర్త (ఏూ-3)కు తరలిస్తున్నట్లు వెల్లడైనట్లు తెలిపారు. ఈ కేసులో సరఫరాదారు, స్వీకర్త పరారీలో ఉన్నారని పోలీసులు పేర్కొన్నారు.
నిందితుడి నుంచి 9.520 కిలోల గంజాయి, ఎాణ 30 + 8039 నంబర్ గల స్కూటీ, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.
గంజాయి అక్రమ రవాణాను అడ్డుకోవడంలో సమర్థవంతంగా విధులు నిర్వహించిన టేకులపల్లి ఎస్ఐ కె. తిరుపతి, సిబ్బంది భాస్కర్, చక్రధర్ రాజు, రవి కుమార్, ప్రవీణ్ కుమార్లను ఇల్లందు డీఎస్పీ అభినందించారు.

## నిజాయితీ చాటిన ఇల్లందు ఆర్టీసీ సిబ్బంది



**సికే న్యూస్, ఆగస్టు 19, ఇల్లందు ప్రతినిధి : -** ప్రయాణికుడు బస్సులో మరిచిపోయిన సెల్‌ఫోన్‌ను గుర్తించి, యజమానికి తిరిగి అప్పగించి ఇల్లందు ఆర్టీసీ సిబ్బంది నిజాయితీ, మానవత్వాన్ని చాటుకున్నారు.
ఇల్లందు నుంచి ఖమ్మం వెళ్లే ఆర్టీసీ బస్సు ఉదయం ట్రిప్పులో ఓ ప్రయాణికుడు తొందరలో తన సెల్‌ఫోన్‌ను సీటులోనే మరిచిపోయి దిగిపోయాడు. అనంతరం అదే సర్వీసు ఖమ్మం నుంచి తిరిగి ఇల్లందుకు వచ్చి మళ్లీ ఖమ్మం బస్టాండ్‌కు చేరుకున్న సమయంలో కండక్టర్ వెంకటేశ్వర్లు, డ్రైవర్ ఖలీల్ బస్సులోని సీట్లను తనిఖీ చేశారు. ఈ క్రమంలో సీటులో ఉన్న సెల్‌ఫోన్‌ను గుర్తించారు.
వెంటనే ఖమ్మం బస్టాండ్ ఎస్ఎం ఆధ్వర్యంలో ఫోన్ యజమానిని గుర్తించి, సెల్‌ఫోన్‌ను సురక్షితంగా అతనికి అప్పగించారు. కష్టపడి సంపాదించిన ఫోన్ తిరిగి లభించడంతో ప్రయాణికుడు ఆర్టీసీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.
ప్రతి ట్రిప్ అనంతరం బస్సును తనిఖీ చేయడం, దొరికిన వస్తువులను యాజమాన్యానికి అప్పగించడం ద్వారా కండక్టర్ వెంకటేశ్వర్లు, డ్రైవర్ ఖలీల్ బాధ్యతాయుతమైన సేవాభావాన్ని చాటారని ప్రయాణికులు, స్థానికులు అభినందించారు. నిజాయితీ, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్న ఇలాంటి సిబ్బంది వల్ల ప్రజల్లో ఆర్టీసీపై నమ్మకం మరింత పెరుగుతుందని వారు పేర్కొన్నారు.

## కరెంట్ షాక్ తోయువకుడు మృతి



**ఆగస్ట్ 19 (సీ కే న్యూస్) చేగుంట** :చేగుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని మాసాయిపేట పట్టణ కేంద్రంలో కరెంట్ షాక్ తగిలి యువకుడు మృతి చెందాడు, చేగుంట పోలీస్ ల వివరాల ప్రకారం పట్టణానికి చెందిన ఎడ్ల ప్రవీణ్ (32) బుధవారం తన వ్యవసాయం పొలం వద్ద బుష్ కట్టర్ తో గడ్డి తొలగిస్తుండగా పక్కనే ఉన్న వైర్లు తగిలి విద్యుత్ షాక్ కు గురయ్యాడు, వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మరణించారు, భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# టెక్నాలజీ అభివృద్ధి విద్యకు ఉపయోగపడాలి..

### ఆధునిక సాంకేతికతను ఉపాధి, నైపుణ్యాభివృద్ధికి వినియోగించాలి..



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19,** టెక్నాలజీ అభివృద్ధి చెందడం స్వాగతించదగిన విషయమేనని, అయితే ఆధునిక సాంకేతికతను విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, యువత భవిష్యత్తుకు ఉపయోగపడేలా వినియోగించాలని ఫోటోగ్రాఫర్లు కోరారు.
సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, సంవత్సరాలుగా కళగా, వృత్తిగా కొనసాగుతున్న ఫోటోగ్రఫీ రంగంపై తీవ్ర ప్రభావం పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఫోటోగ్రాఫర్లపై ఆధారపడిన అనేక పనులు ప్రస్తుతం మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా తదితర సాంకేతిక మార్పుల కారణంగా తగ్గిపోతున్నాయని తెలిపారు. దీంతో ఫోటోగ్రఫీ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వేలాది కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు.

టెక్నాలజీని వ్యతిరేకించడం లేదు
టెక్నాలజీ అభివృద్ధిని అడ్డుకోవడం తమ ఉద్దేశం కాదని, అయితే ఆధునిక సాంకేతికత కారణంగా ఒక వృత్తి పూర్తిగా దెబ్బతినకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. వృత్తి ఫోటోగ్రాఫర్లకు ఆధునిక సాంకేతికతపై శిక్షణ, నూతన పరికరాల వినియోగంపై అవగాహన, ప్రభుత్వ ప్రోత్సాహం, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.
సోషల్ మీడియా రంగాన్ని ప్రోత్సహిస్తున్న తరహాలోనే సమాజంలోని ముఖ్యమైన ఘట్టాలను కెమెరాల్లో శాశ్వతంగా భద్రపరుస్తున్న వృత్తి ఫోటోగ్రాఫర్లను కూడా ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని కోరారు.
ఫోటోగ్రఫీ కళ మాత్రమే కాదు.. జీవనాధారం
టెక్నాలజీ అభివృద్ధి చెందాలని, అది విద్యకు, ఉపాధికి ఉపయోగపడాలని, అయితే ఫోటోగ్రాఫర్ల వృత్తికి భారంగా మారకూడదని వారు పేర్కొన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ డే సందర్భంగా ప్రభుత్వం ఫోటోగ్రాఫర్లకు ప్రత్యేక ప్రోత్సాహకాలు, ఆధునిక శిక్షణ, సంక్షేమ కార్యక్రమాలు అందించి ఈ వృత్తిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.
"ఫోటోగ్రఫీ ఒక కళ మాత్రమే కాదు.. ఎన్నో కుటుంబాలకు జీవనాధారం" అని ఫోటోగ్రాఫర్లు పేర్కొన్నారు.

## లక్ష్య సాధనకు అభ్యుదయ సోషల్ సర్వీస్ సొసైటీని వినియోగించుకోవాలి

**ఎల్ వందన్ కుమార్.**

**సి కె న్యూస్ ఆగస్టు 19 బుధవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**
ధర్మసాగర్ నేటి యువత లక్ష్యసాధన కోసం అభ్యుదయ సోషల్ సర్వీస్ సొసైటీ ద్వారా ఇచ్చే సలహాలను స్వీకరించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎల్.వందన కుమార్ అదనపు డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (రిటైర్డ్) ముఖ్య అతిథిగా బుధవారం మండల కేంద్రంలోని దేవునూరు రోడ్డు దగ్గర కార్యాలయ ప్రారంభోత్సవ సభకు హాజరై ఉద్బోధించారు. ఈ కార్యక్రమం అధ్యక్షులు కొట్టే ఎల్లయ్య సర్. అసిస్టెంట్ టి ఎస్ ఆర్ టి సి ఆధ్వర్యంలో జరిగింది. చదువుకునే విద్యార్థులు , పేద ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యము తో ఈ సొసైటీ ఏర్పాటు చేయబడిందని అన్నారు. సొసైటీ ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు సొసైటీ ప్రధాన లక్ష్యాలను తెలియజేస్తూ మొదటగా సొసైటీ పేరిట బ్యాంకు ఖాతా తెరవడం ఆరోగ్యం,విద్య సామాజిక అభివృద్ధి కోసం కృషి చేయడం, స్వయం ఉపాధి, చేతి వృత్తులు జీవనోపాధి నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వడం, పేదరిక నిర్మూలన , సామాజిక న్యాయం కోసం పని చేయడం ఈ సంస్థ ముఖ్య ఉద్దేశం అన్నారు. వృద్ధులకు ,మహిళలకు, మరియు దివ్యాంగులకు సహాయం చేయడం,ప్రజా సంక్షేమం మరియు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.
దేశభక్తి మరియు జాతీయ సమైక్యతను పెంపొందించడం జరుగుతుందన్నారు. అనంతరం విశిష్ట అతిథులుగా పాల్గొన్న ఎంపీడీవో అనిల్ కుమార్ మాట్లాడుతూ ఈ సొసైటీ కుల,మత భేదాలు లేకుండా పని చేస్తుందని,సభ్యులు నెలవారీ చందాలాగా వేసుకొని తద్వారా సొసైటీ కార్యక్రమాలు నిర్వహించడం చాలా హర్షించదగ్గ విషయం అని తెలిపారు. దేశ భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉంది కాబట్టి నేడు జరుగుతున్న సోషల్ మీడియా, సెల్ ఫోన్ నెట్వర్క్ సమాజంలో మంచికి బదులు చెడు ను ఎక్కువగా ఆశిస్తూ,తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఒకప్పుడు మేము చదువుకునే రోజుల్లో ఉన్న నియమ నిబంధనలు నేడు లేవని అందుకు అనుగుణంగా ప్రతి పౌరుడు కష్టసుఖాలను అనుభవిస్తూ జీవిత సారాన్ని అలవర్చుకొని ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మాచర్ల జ్యోతి ఏలియా,గ్రామ కార్యదర్శి ప్రవీణ్ కుమార్,సొసైటీ ప్రధాన సలహాదారులు కొట్టే రవీందర్, ఉపాధ్యక్షులు గంగారపు భాస్కరరావు (రిటైర్డ్ టీచర్),ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, జిల్లా గణాంక అధికారి, సంయుక్త కార్యదర్శి పొలిమారి అనిల్ కుమార్, టీచర్, ప్రచార కార్యదర్శి ఎన్ విద్యాసాగర్, డి ఆర్ డి ఏ, సిద్దిపేట, కోశాధికారి పొలిమారి సుఖేష్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాలు నిజమైన అరులకు ఇవ్వాలి రాజకీయ నాయకుల జోక్యంతో ఇస్తే ఉద్యమాలు ఉధృతం చేస్తాం



**ఆగస్టు (19) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.** కెవిపీయస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు డిమాండ్ చేశారు
నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఎస్సీ కార్పొరేషన్ రుణాలను అర్హులకు కాకుండా రాజకీయ నాయకుల జోక్యంతో రుణాలు మంజూరు చేయడం సరైన పద్ధతి కాదని నిజమైన అర్హులకు రుణాలు మంజూరు చేయాలని కెవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు డిమాండ్ చేశారు అర్హులకు కాకుండా రాజకీయ నాయకుల ఇష్టానుసారంగా స్థానిక ఎంపీడీవో లు రాజకీయాల నాయకుల ఒత్తిడితో తమకిష్టమొచ్చిన వారి పేర్లను ఎంపిక చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. అర్హులకు కాకుండా రాజకీయ నాయకులతో కుమ్మక్కై ఎంపిక చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని ఉద్యమాలు ఉధృతం చేస్తామని స్థానిక మండల అభివృద్ధి ఆఫీసులను మరియు కార్పొరేషన్ కార్యాలను ముట్టడిస్తామని హెచ్చరించారు వెంటనే అర్హులైన వారిని ఎంపిక చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కెవిపియస్ జిల్లా నాయకులు యస్ ,గణపతి, తుకారాం తదితరులు పాల్గొన్నారు

# నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం ను ప్రారంభించిన...







**గద్వాల్ ఆగస్టు 19:** గద్వాల నియోజకవర్గం మర్లపల్లి జిల్లా గ్రామంలో
ఎమ్మెల్యే గ్రామాలు అభివృద్ధి చెందుతేనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది.
ఈరోజు గద్వాల నియోజకవర్గం గద్వాల మండల పరిధిలోని జిల్లెడ బండ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.
నూతన పంచాయతీ కార్యాలయం భవనాన్ని ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగినది
ఎమ్మెల్యే కి సర్పంచ్ శాలువా కప్పి , పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు .
ఎమ్మెల్యే మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో సీఎం నేతృత్వంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధి కొరకు కృషి చేయడం జరుగుతుంది ప్రతి గ్రామాలకు అభివృద్ధి చెందాలని గ్రామాలలో మౌలిక సదుపాయాలు పచ్చదనం పరిశుభ్రత, పారిశుధ్య ఉండేవిధంగా ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుంది అని తెలిపారు.
గ్రామాలలోని ప్రజలకు సమస్యలను పరిష్కరించి గ్రామపంచాయతీ కార్యాలయాలను ఏర్పాటుచేసి గ్రామంలోని ప్రజలకు సమస్యలను పరిష్కరించే విధంగా సులభంగా ప్రజలకు అందుబాటులో సర్పంచి కార్యదర్శి ఉండాలి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిరంతరం గ్రామాభివృద్ధికి చేయాలని తెలిపారు.
గ్రామంలోని ప్రజలు వ్యవసాయమైన ఆధారపడి నివసించేవారు గతంలో సరైన నీట సౌకర్యం లేక ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లేవారు కానీ గత పది సంవత్సరాల నుండి గ్రామంలోని ప్రజలకు పుష్కలమైన నీరు కరెంటు ఉండటం వల్ల ప్రజలు వ్యవసాయ రంగంపై అభివృద్ధి చెందడం జరుగుతుంది ఇప్పుడు కూడా ప్రజలకు రెండు పంటలకు నీళ్లు అందించే విధంగా ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.
చిన్న గ్రామపంచాయతీ లో 8 నెలల కింద పూజ చేయడం జరిగింది త్వరగా గ్రామపంచాయతీ భవనాన్ని ఏర్పాటు చేసుకొని ప్రజలకు అందుబాటు తీసుకురావడం జరిగింది కాబట్టి ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని గ్రామ అభివృద్ధి కొరకు కలిసికట్టుగా తోడుపాటు ఉండాలి అప్పుడే గ్రామం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుంది గ్రామం అభివృద్ధి చెందినప్పుడే దేశం కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.
సర్పంచ్ మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో సీఎంకి నేతంలో గ్రామాల అభివృద్ధికి కృషి చిన్న గ్రామపంచాయతీలైనా కూడా గ్రామపంచాయతీ భవనాలను ఏర్పాటు చేసి గ్రామంలోని ప్రజలకు పరిపాలన సులభంగా అందేవిధంగా ప్రజలకు సమస్యలను గ్రామపంచాయతీ భవనంలో పరిష్కరించే విధంగా ప్రభుత్వం అన్ని విధాలుగా గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ గ్రామ అభివృద్ధికి చేయడం జరుగుతుందని భవిష్యత్తులో కూడా ఎమ్మెల్యే సహాయ సహకారాలు మా గ్రామానికి ఉండాలని కోరారు
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగేష్ నాయడు, జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, సత్య రెడ్డి, మాజీ ఎంపీపీ, నాయకులు రమేష్ రెడ్డి, మైలగడ్డ చంద్రశేఖర్, కిట్టు, ఎంపీడీవో శైలజ, పంచాయతీ సెక్రెటరీ కవిత, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి యోగాసన పోటీలు చేగుంటలో,కోచ్ గణేష్ రవికుమార్ వెల్లడి



ఆగస్టు 19 (సీ కే న్యూస్) చేగుంట :ఈనెల 22వ తేదీనా చేగుంటలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జిల్లాస్థాయి యోగాసనా పోటీలు ఉంటాయని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కరణం గణేష్ రవికుమార్ ప్రధాన కార్యదర్శి మేదభుజగేందర్ రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు 10 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల వరకు సబ్ జూనియర్, 14 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వరకు జూనియర్, 18 నుండి 28 సంవత్సరాల వరకు సీనియర్ బాలబాలికలకు మరియు 28 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల వరకు, 35 నుండి 45సంవత్సరాల వరకు, 45 నుండి 55 సంవత్సరాల వరకు మహిళలకు పురుషులకు పోటీలు ఉంటాయని వారు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొని అండర్ 14 బాలబాలికలు 1-1 2012 నుండి 31- 12- 2017 మధ్యలో జన్మించిన వారై ఉండాలనీ ,అండర్ 18 జూనియర్ విభాగం బాలబాలికలు 1-1- 2008 నుండి 31- 12-2011 మధ్య జన్మించిన వారై ఉండాలనీ. సీనియర్ 18 నుండి 28 ఏజ్ గ్రూప్ విభాగంలో 1-1-1998 నుండి 21-12-2007 మధ్యలో జన్మించిన వారై ఉండాలని, సీనియర్ ఏ విభాగానికి చెందిన మహిళలు పురుషులు 01-01-1991 నుండి 31-12-1997 మధ్యలో జన్మించిన వారై ఉండాలనీ, సీనియర్ బి 35నుండి 45 సంవత్సరాల విభాగానికి చెందినవారు 01-01-1981 నుండి 31-12-1990 మధ్యలో జన్మించిన వారై ఉండాలనీ ,సీనియర్ సి 45 టు 55 విభాగానికి చెందినవారు 01o01-1971 నుండి 31-12-1980 మధ్యన జన్మించిన వారై ఉండాలనీ ఈ పోటీల్లో పాల్గొని క్రీడాకారులు క్రీడాకారిణిలు ఉదయం 8 గంటల వరకు చేగుంటలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో హాజరు కావాలనీ వారు తమ వెంట బోనఫైడ్, ఆధార్ కార్డ్, బర్త్ సర్టిఫికెట్ తోపాటు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురావలనని పోటీల్లో పాల్గొనే వారికి ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజన సౌకర్యం కలదని వారు తెలిపారు.

# రాథోడ్ బాపురావు గారి అభివృద్ధిని గుర్తు చేసుకుంటూ ధరంపూరి గ్రామంలో 400 మంది టీఆర్ఎస్‌లో చేరిక



ఆదిలాబాద్ జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి. బోథ్ నియోజకవర్గం, ఇచ్చోడ మండలం ధరంపూరి గ్రామంలో టీఆర్ఎస్‌కు భారీగా మద్దతు లభించింది. మాజీ ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అబ్జర్వర్, బోథ్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ లిశ్రీ రాథోడ్ బాపురావు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేసుకుంటూ గ్రామపెద్దలు, యువకులు, కార్యకర్తలు సహా సుమారు 400 మంది ప్రజలు టీఆర్ఎస్ పార్టీలో చేరారు.

రాథోడ్ బాపురావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు గతంలో తమ గ్రామ అభివృద్ధికి రాథోడ్ బాపురావు చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు.

అనంతరం రాథోడ్ బాపురావు మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ శ్రేణులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపు, గౌరవం ఉంటుందని తెలిపారు.

గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. ధరంపూరి గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు టీఆర్ఎస్‌లో చేరడం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. గ్రామ పెద్దలు మడవి రమేష్ పటేల్. మడవి మలుకు దేవరీ. అర్కా గంగారాం మహాజన్. కొమురంభీం జంగు మాజీ సర్పంచ్. డాక్టర్ సుదర్శన్. నైతం సోమేశ్ కేశవోరావు సీతరామ్ బీంరావ్ సురేష్ మాణికరావు ప్రభాకర్ దోమ్బెరావు రాంజీ భూమేష్ రాము సోయం దసరత్ గంగారాం మడవి గంగారాం షెడమాకి మడవి సాంబాజీ

ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బిలాల్ బాయ్, మండల మైనార్టీ అధ్యక్షుడు షేక్ ఫారిద్ హుస్సేన్, నెరదిగొండ మండల కన్వీనర్ బానోత్ వసంత్ రావు ఆసిఫ్, ముస్తఫా, మహ్మద్, ఆఫీస్, గోరి, ఖాలీమ్, అజీమ్, సనాఉల్లా, ఇమ్రాన్, జాకీర్, వాకర్, గంగారెడ్డి ఆశభావ జడ్పీటీసీ హారన్ మారుతీ పటేల్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలకు హాజరైన గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరిత తిరుపతయ్య



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :గద్వాల్ నియోజకవర్గం పరిధిలోని ధరూర్ మండలానికి చెందిన శ్రీ సోమశేఖర్ రెడ్డి జ్యేష్ట పుత్రిక సుచిత వెడ్స్ అరవింద్ కుమార్ రెడ్డి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్వాల పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# భద్రతకు కరువైన షాద్‌నగర్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యాలయం

- రాత్రివేళ మందుబాబుల ఆగడాలు..
- కార్యాలయ ఆవరణలో చెత్తాచెదారం
- ఇటీవల కార్యాలయంలోకి వచ్చిన పాము - మహిళా ఉద్యోగుల్లో ఆందోళన

షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 19: రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యాలయం దుస్థితిపై అక్కడ పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయ ఆవరణ రాత్రివేళ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారడంతోపాటు, మందుబాబులు మద్యం సేవించి ఖాళీ సీసాలు, ఆహార పదార్థాలు, చెత్తాచెదారాన్ని అక్కడే పడేసి వెళ్తున్నారని ఉద్యోగులు వాపోతున్నారు.

కార్యాలయ పరిసరాల్లో పరిశుభ్రత, భద్రత లేకపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు,ఎదుర్కొంటున్నారని తెలిపారు. పరిస్థితి ఎంత ప్రమాదకరంగా మారిందంటే ఇటీవల నాలుగు రోజుల వ్యవధిలో పాము కార్యాలయంలోకి రావడంతో ఉద్యోగులు భయాందోళనకు గురయ్యారు. పాము భయంతో కొంతసేపు కార్యాలయంలో పనిచేయలేక బయట ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం కార్యాలయంలో మొత్తం 17 మంది మహిళా సిబ్బంది పనిచేస్తున్నారని, పురుష సిబ్బంది ఎవరూ లేకపోవడంతో భద్రతాపరమైన సమస్యలు మరింత తీవ్రంగా ఉన్నాయని ఉద్యోగులు తెలిపారు. గతంలో ఉన్న ఏకైక పురుష అటెండర్‌ను డీడబ్ల్యూఓ కార్యాలయానికి బదిలీ చేయడంతో కార్యాలయంలో పురుష సిబ్బంది లేకుండా పోయారని చెప్పారు. ఈ సమస్యలను ఇప్పటికే షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకెళ్లామని ఉద్యోగులు తెలిపారు. మహిళా ఉద్యోగుల భద్రత, కార్యాలయ వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత కార్యాలయాన్ని సురక్షితమైన ప్రదేశానికి తరలించడం లేదా కార్యాలయానికి తగిన భద్రతా చర్యలు, పరిశుభ్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

మహిళా ఉద్యోగులు భయాందోళనకు గురికాకుండా, సురక్షిత వాతావరణంలో విధులు నిర్వహించేలా సంబంధిత అధికారులు, ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించాలని ఉద్యోగులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# అంగన్వాడి కేంద్రాన్ని మరమ్మతులు చేపటనున్న ఆవేక్ష డే కే ఆర్ సంస్థ


- పెంజర్ల అంగన్వాడీ కేంద్రానికి స్వచ్ఛంద సంస్థ చేయూత
- అవేక్ష డేకేఆర్ సంస్థ ఆధ్వర్యంలో అంగన్వాడి భవనానికి మరమ్మతులు
- డిసిపి శిరీష,అవేక్ష డేకేఆర్ సంస్థ చైర్మన్ రేవతిని సన్మానించిన
- సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్



షాద్నగర్ నియోజకవర్గం సీ కే న్యూస్ ప్రతినిధి ఆగస్టు 19 : షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో శిశు సంక్షేమ పౌష్టికాహార లోపం నివారణ కోసం భారత ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలను ప్రారంభం మించింది ఇవి గర్భిణీలకు బాలింతలకు మరియు ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ఆరోగ్య సేవలు పౌష్టికాహార మరియు ప్రాథమిక విద్య అందిస్తాయా అని అవేక్ష డే కె ఆర్ సంస్థ చైర్మన్ రేవంతి కొనియాడారు అదేవిధంగా పెంజర్ల గ్రామంలో అంగన్వాడి కేంద్రాలను ప్లేస్కూల్ మోడల్గా మార్చేందుకు తమ సంస్థ సహాయ సహకారాలు అందిస్తోందని అవేక్ష డేకేఆర్ సంస్థ చైర్మన్ రేవతి అన్నారు. కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో అవేక్ష డేకేఆర్ సంస్థ చైర్మన్ రేవతి ఆధ్వర్యంలో అంగన్వాడి భవనంలో పలు మరమ్మత్తులు చేపడుతున్నామని ఆమె చెప్పారు. అనంతరం డిసిపి శిరీష,అవేక్ష డేకేఆర్ సంస్థ చైర్మన్ రేవతిని శాలువాతో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..అంగన్వాడీ కేంద్రంలో పిల్లలు ఆడుతూ పాడుతూ విద్యను అందించేందుకు తమవంతు సహాయ సహకారం అందిస్తామని తెలిపారు. సొసైటీ తరపున ఇప్పటి వరకు రాష్ట్రంలోని పలు అంగన్వాడీ కేంద్రాలకు ఆట వస్తువులు,వివిధ రకాల వస్తువులు అందించామని తెలిపారు. కేంద్రంలోని పిల్లలు, టీచర్లు వాటిని సద్వినియోగం చేసుకుని పిల్లలకు మంచి విద్యను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగార్జున రెడ్డి,సెక్రటరీ గౌస్,వార్డ్ సభ్యులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మాత్తుగా తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

- కొత్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ
- అడిషనల్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి
- సమయానికి రాని సిబ్బందిపై సీరియస్



షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 19 : రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం అడిషనల్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి అకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ప్రతి విభాగాన్ని తిరిగి పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ అక్కడ అందుతున్న వైద్య సేవలు, పేషెంట్లకు కల్పిస్తున్న సౌకర్యాలు, ఆసుపత్రి నిర్వహణ తీరును పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి ఓపి సేవలు,ఐపీ సేవల రికార్డ్స్,ల్యాబ్ రికార్డ్స్,ఐపీ రికార్డ్స్,మెడికల్ ఫార్మసీ పరిశీలించి పేషంట్లని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి టైంకి రాని సిబ్బందిపై సీరియస్ అయ్యారు. అత్యవసర వైద్య సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని, పేషెంట్లకు వైద్య సేవల విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని అడిషనల్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి ఆదేశించారు.

# బీసీఐ చైర్మన్ మనన్ కుమార్ మిశ్రా వెంటనే రాజీనామా చేయాలి.

ఆగస్టు 21న రాష్ట్రవ్యాప్తంగా అన్ని కోర్టుల వద్ద నిరసనలు.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 19.ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి పిలుపు భువనగిరి:బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ మనన్ కుమార్ మిశ్రా అనుసరిస్తున్న ఏకపక్ష, అప్రజాస్వామిక, రాజకీయ పక్షపాత వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఆయన వెంటనే బీసీఐ చైర్మన్ పదవికి రాజీనామా చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు.

మనన్ కుమార్ మిశ్రా పద్నాలుగు సంవత్సరాలకు పైగా బీసీఐ చైర్మన్‌గా కొనసాగుతూ, చట్టబద్ధమైన ప్రజాస్వామిక సంస్థలో అధికారాన్ని వ్యక్తిగతంగా కేంద్రీకరించడం తీవ్ర అభ్యంతరకరమన్నారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏ రాజకీయ పార్టీకి లేదా ప్రభుత్వానికి అనుబంధ సంస్థ కాదని, దేశంలోని న్యాయవాదులందరికీ ప్రాతినిధ్యం వహించాల్సిన స్వతంత్ర చట్టబద్ధ సంస్థ అని తెలిపారు. బీసీఐ అధికారిక పదవి, లెటర్‌హెడ్‌ను రాజకీయ ప్రకటనలకు ఉపయోగించడం సంస్థ స్వతంత్రతను, విశ్వసనీయతను దెబ్బతీస్తుందని విమర్శించారు.

నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం 2026 బ్యాచ్ పట్టభద్రులను న్యాయవాదులుగా నమోదు చేయవద్దని రాష్ట్ర బార్ కౌన్సిళ్లకు ఆదేశాలు జారీ చేయడం పూర్తిగా ఏకపక్షమైన, చట్టవిరుద్ధమైన చర్యగా పేర్కొన్నారు. కొంతమంది విద్యార్థులు శాంతియుతంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసినందుకు మొత్తం బ్యాచ్‌ను శిక్షించడం రాజ్యాంగ విలువలకు, న్యాయవాదుల చట్టం--1961 నిబంధనలకు విరుద్ధమన్నారు. అనంతరం ఆదేశాలను ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పినప్పటికీ, విద్యార్థుల వృత్తిపరమైన భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టిన బాధ్యత నుంచి చైర్మన్ తప్పించుకోలేరని స్పష్టం చేశారు. ప్రజాస్వామికంగా ఎన్నికైన రాష్ట్ర బార్ కౌన్సిళ్ల స్వతంత్రతలో జోక్యం చేసుకోవడం, ఎన్నికల్లో ఓడిపోయిన వ్యక్తులను నామినేషన్ల ద్వారా అధికార స్థానాల్లో నియమించడం, ఎన్నికల ఫలితాల తర్వాత సభ్యుల సంఖ్యను పెంచి ఓడిపోయిన అభ్యర్థులను కౌన్సిళ్లలోకి తీసుకురావడానికి ప్రయత్నించడం ప్రజాస్వామిక సూత్రాలకు విరుద్ధమన్నారు. న్యాయవిద్య ప్రమాణాలు, న్యాయ కళాశాలల తనిఖీలు, అనుమతులు, విరాళాల సేకరణకు సంబంధించి వస్తున్న తీవ్రమైన ఆరోపణలపై స్వతంత్ర, నిష్పాక్షిక విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బీసీఐ ప్రజాస్వామిక, స్వతంత్ర, చట్టబద్ధ స్వభావాన్ని పరిరక్షించేందుకు, మనన్ కుమార్ మిశ్రా రాజకీయ పక్షపాత--అప్రజాస్వామిక వ్యవహారశైలికి నిరసనగా 2026 ఆగస్టు 21న రాష్ట్రవ్యాప్తంగా అన్ని కోర్టుల వద్ద న్యాయవాదులు నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని మామిడి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసనలను విజయవంతం చేయాలని కోరారు.

బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కోల్పోయిన గౌరవం, విశ్వసనీయత, ప్రజాస్వామిక స్వభావాన్ని పునరుద్ధరించేందుకు మనన్ కుమార్ మిశ్రా వెంటనే బీసీఐ చైర్మన్ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా గౌరవ అధ్యక్షులు కుక్కదువ్వ సోమయ్య, జిల్లా అధ్యక్షులు బొల్లెపల్లి కుమార్, ఉపాధ్యక్షులు తడక మోహన్, పాల్వంచ జగతయ్య, ఎం.డి. నేహాల్, సహాయ కార్యదర్శి సీసా శ్రీనివాస్, నాయకులు సూరగాని శ్రీహరి, చింతల రాజశేఖర్ రెడ్డి, బొడ్డు కిషన్, భాస్కర్ రెడ్డి, ఐలయ్య, మల్లేష్, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

ఇట్లు

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు)

# మధిరలో ఘనంగా 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

- ఫోటోగ్రాఫర్ల సంఘం జెండాను ఎగరవేసిన మధిర మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షురాలు అంగడాల పార్వతి




మధిర,ఆగస్టు19( సికె న్యూస్): ప్రతినిది.

మధిర లో 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని మధిర పట్టణంలోని ఫోటో ఒ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా మధిర ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు అంగడాల పార్వతి జెండా ఎగరవేసి సభ్యులకు శు భాకాంక్షలు తెలియజేశారు.

అంగడాల పార్వతి మాట్లాడుతూ

సమాజంలో జరిగే ప్రతి చారిత్రక ఘట్టాన్ని, మధుర జ్ఞాపకాలను భవిష్యత్ తరాలకు అందించడంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర ఎనలేనిదని కొనియాడారు.

సాంకేతికత ఎంత మారినా ఫోటోగ్రఫీకి ఉన్న ప్రాధాన్యత తగ్గలేదని, కళాత్మక దృష్టితో క్షణాలను శాశ్వతం చేసే ప్రతి ఫోటోగ్రాఫర్‌కు అభినందనలు తెలిపారు.

జనరల్ సెక్రెటరీ యడవల్లి శ్రీధర్ ఫోటోగ్రఫీ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులను వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో

జిల్లా బాధ్యులు అంగడాల గోపీనాథ్, సాంబశివరావు

రాంబాబు, ప్రకాష్, విజయరాజు, సంగయ్య, ప్రభాకర్, సురేష్,కోటేశ్వరరావు, స్వరూప్, రవి శరత్, నరేంద్ర, శ్రీనివాసరావు, నరేష్, నాగ సాయి ఫోటోగ్రాఫర్ సభ్యులు, పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశానికి హాజరైన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

బాసు హనుమంతు నాయుడు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల ఈరోజు గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం బిజ్వారం గ్రామంలో గుడికాటి ఆశన్న నూతన గృహప్రవేశానికి హాజరై, వారు ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని, శుభాకాంక్షలు తెలిపారు....

అనంతరం,బాసు హనుమంతు నాయుడు గారిని ఇంటి యాజమాని శాలువాతో ఘనంగా సత్కరించారు....

ఈ కార్యక్రమంలో బీచుపల్లి, ఆర్.తిమ్మారెడ్డి,శేఖర్ నాయుడు,వెంకటన్న,శ్రీరాములు,రాము,రమేష్, హరి,గోవిందు,గోపాల్,తిమ్మప్ప,నరసింహులు, వెంకటేష్, ప్రవీణ్, కృష్ణ,మోహన్,భీమేష్, ఆంజనేయులు, నాగేష్,ఈరన్న, తిమ్మప్ప, రాముడు,మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు....

## నారి ఫ్యాషన్ వరల్డ్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గద్వాల ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి బండ్ల జ్యోతి



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల పట్టణంలోని 3వ వార్డు సెకండ్ రైల్వే గేట్ దగ్గర పూడూరు లక్ష్మన్న నారీ ఫ్యాషన్ వల్డ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి బండ్ల జ్యోతి హాజరయ్యారు.

నారి ఫ్యాషన్ వరల్డ్ షాప్ ను ఎమ్మెల్యే సతీమణి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది..

షాప్ యజమాని ఎమ్మెల్యే సతీమణి కి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చిఘనంగా సత్కరించారు .

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి తుమ్మల జయలక్ష్మి నర్సింహాలు యాదవ్ మున్సిపల్ వైస్ చైర్మన్ వి శంకర్ కౌన్సిలర్ నాగులు యాదవ్, మాజీ ఆలయ కమిటీ డైరెక్టర్ రాధమ్మ నాయకులు బీచుపల్లి, చిన్నయ్య పరుష లక్ష్మన్న మరియు నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది

## మల్దకల్ మండలం ఎల్కూర్ గ్రామంలో దోమల మందు పిచికారీ...

మల్దకల్, ఆగస్టు 19:





జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం ఏల్కూర్ గ్రామంలో దోమల నివారణకు గ్రామ సర్పంచ్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం దోమల మందు పిచికారీ (ఫాగింగ్) కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామ వీధులు, మురుగు కాలువలు, మరియు నివాస ప్రాంతాల వెంబడి ఈ మందును స్ప్రే చేయించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ వినోద్ కుమార్ మాట్లాడుతూ, సీజనల్ మార్పుల వల్ల వచ్చే డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి ప్రమాదకర వ్యాధుల నుండి గ్రామస్థులను రక్షించడమే ధ్యేయంగా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కేవలం మందు పిచికారీ మాత్రమే కాకుండా, దోమల ఉత్పత్తిని అరికట్టడానికి మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించినట్లు పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పాత టైర్లు, కుండీలు, టైర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఆయన గ్రామస్థులకు విజ్ఞప్తి చేశారు. గ్రామాన్ని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.?

## పల్లె అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- ఏన్కూర్ మండల సర్వసభ్య సమావేశంలో కీలక నిర్ణయాలు
- అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అధికారులకు దిశానిర్దేశం



సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఆగస్టు 20 2026: ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఏన్కూర్ మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎం.డి. మాజిద్ అధ్యక్షతన, ఎంపీడీవో కన్వీనర్‌గా సమావేశం జరిగింది.

సమావేశానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తో పాటు మండలంలోని సర్పంచులు, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలో చేపడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు.

జలసిరి కార్యక్రమంలో భాగంగా ఫామ్ పాండ్లు, ఇంకుడు గుంతల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, పథకాల ప్రయోజనాలను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని అధికారులను స్పెషల్ ఆఫీసర్ ఆదేశించారు. అలాగే మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.

గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచడంతో పాటు సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు సామాజిక పింఛన్ల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని, గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక (ఛాబూ) రూపకల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా ఎం.డి. మాజిద్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులైన సర్పంచులు నాయకత్వ లక్షణాలతో ముందుండి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ఏన్కూర్ మండలాన్ని జిల్లాలోనే ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలని కోరారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి..

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి..**



సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఆగస్టు 19, కొత్తగూడెం: ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు.

జిల్లా ఐడీఓసీ కార్యాలయం నుంచి కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్, భద్రాచలం సబ్‌కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ సమావేశంలో పాల్గొన్నారు.

ఎస్ఐఆర్‌లో ఓటర్ల మ్యాపింగ్, నో మ్యాపింగ్ ఓటర్లు, వివరాల్లోని వ్యత్యాసాల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి సారించాలని సుదర్శన్‌రెడ్డి సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ పూర్తయిన తర్వాత నో మ్యాపింగ్, వివరాల్లో వ్యత్యాసాలున్న ఓటర్లకు నోటీసులు జారీ చేయాలన్నారు. నోటీసులు అందుకున్న వారు నిర్ణీత తేదీలో పౌరసత్వాన్ని నిర్ధారించే ధ్రువపత్రాలతో హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 రకాల ధ్రువపత్రాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు.

ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించాలని, అక్టోబర్ 15 వరకు నోటీసుల జారీ ప్రక్రియను పూర్తి చేసి నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాల్లో చేపడుతున్న చర్యలపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి రాష్ట్ర స్థాయికి పంపాలని, సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇవ్వాలని సూచించారు.

ఓటర్లకు ఎస్ఐఆర్‌పై విస్తృత అవగాహన కల్పించి, అవసరమైన ధ్రువపత్రాలతో నిర్ణీత సమయంలో హాజరయ్యేలా చూడాలని తెలిపారు. నోటీసుల జారీ, క్లెయిమ్‌లు-- అభ్యంతరాల స్వీకరణ, పరిష్కారం వంటి ప్రతి దశను అధికారులు సమన్వయంతో పర్యవేక్షించాలని ఆదేశించారు.

**జిల్లాలో 1.80 లక్షల అనామలీస్**

జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ పురోగతిని కలెక్టర్ అంకిత్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. నియోజకవర్గాల వారీగా గుర్తించిన అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్ల వివరాలను వెల్లడించారు.

పినపాకలో 39,670 అనామలీస్, 16,421 నో మ్యాపింగ్, ఇల్లెందులో 37,660 అనామలీస్, 5,656 నో మ్యాపింగ్, కొత్తగూడెంలో 46,743 అనామలీస్, 23,428 నో మ్యాపింగ్ ఉన్నట్లు తెలిపారు.అశ్వారావుపేటలో 28,994 అనామలీస్, 7,361 నో మ్యాపింగ్, భద్రాచలంలో 27,162 అనామలీస్, 7,340 నో మ్యాపింగ్ ఉన్నట్లు వివరించారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 1,80,229 అనామలీస్, 60,206 నో మ్యాపింగ్ ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు.

ఎస్ఐఆర్ ప్రక్రియను సులభతరం చేసేందుకు గ్రామాలు, మున్సిపల్ పరిధిలో ధ్రువపత్రాల స్వీకరణకు తేదీ, సమయాలను ముందుగానే ఖరారు చేయాలని కలెక్టర్ సూచించారు. కేంద్రాల్లో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి ఓటర్లకు సహాయం అందించాలని, సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు.

ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిర్ణీత కాలపరిమితికి అనుగుణంగా ప్రతి దశను సమన్వయంతో పూర్తి చేసి ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు.సమావేశంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రంగప్రసాద్, సంబంధిత అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలలో నమ్మకం పెంచే విధంగా పోలీసు విధులను నిర్వర్తించాలి

- మండలంలో గంజాయి, గుడుంబా అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా అడ్డుకట్ట వేయాలి.
- సిబ్బంది పనితనం మరింత మెరుగుపడాలి.
- ఓపెన్ డ్రింకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, ఫేక్ నెంబర్ ప్లేట్స్ జరగకుండా పర్యవేక్షించాలి.
- స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ, పెండెన్సీ లేకుండా చూడాలి.
- సిరికొండ పోలీస్ స్టేషన్ ఆకస్మిక పరిశీలన.
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.



ఆదిలాబాద్ జిల్లా, సీకే న్యూస్ ప్రతినిధి

సిరికొండ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పరిశీలించడం జరిగింది. మొదటగా పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగి స్టేషన్లో ఉన్న వాహనాలను, పరిశుభ్రతను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న వాహనాల స్థితిగతులపై ఆరా తీశారు. సిబ్బంది విధులను పట్టికను స్టేషన్ రికార్డులను పూర్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి, గుడుంబా లాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలన్నారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది విధులు మెరుగుపడాలని సిబ్బంది మరింత క్రమశిక్షణతో ప్రతిరోజు విధులను నిర్వర్తించాలని సూచించారు. మండల పరిధిలో ప్రజలతో సత్సంబంధాలను ఏర్పరచుకోవాలని గ్రామాలను సందర్శిస్తూ ఉండాలని తెలిపారు. ప్రతి గ్రామానికి విలేజ్ పోలీస్ అధికారిని కేటాయించి గ్రామం యొక్క పూర్తి సమాచారాన్ని సేకరించాలని సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలని తెలిపారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించి, చైతన్య పరచాలని సూచించారు. ప్రజలలో పోలీసుల పట్ల ఉన్న గౌరవాన్ని నమ్మకాన్ని పెంచే విధంగా దర్యాప్తులను చేపట్టి, పోలీస్ స్టేషన్ నందు ఎలాంటి పెండెన్సీ లేకుండా రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ బాధితుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా సిబ్బందిని కేటాయిస్తూ వారికి శాశ్వత పరిష్కారం చూపించాలి అని తెలిపారు. సిబ్బంది మంచి ప్రవర్తన, క్రమశిక్షణను కలిగి ఉండాలని నిధులలో నిర్లక్ష్యం వహించకూడదని తెలిపారు. చిన్న చిన్న నేరాలు జరిగినప్పుడే వాటిని అరికట్టాలని సూచించారు. కోర్టు డ్యూటీ అధికారి విధులను పర్యవేక్షిస్తూ రికార్డుల నవీకరణ జరగాలని వారింట్లు, సమన్సు జారీ చేస్తూ నేరస్తులకు శిక్షలు పడేవిధంగా కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ రౌడీషీటర్లను, సస్పెక్ట్ షీట్లను తరచూ తనిఖీ చేస్తూ ఉండాలని, వారి స్థితిగతులను తెలుసుకుంటూ ఉండాలని తెలిపారు. మండల పరిధిలో సాయంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించాలని మరియు ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పి రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్,ఇచ్చోడ రూరల్ సీఐ సిహెచ్ రమేష్, ఎస్ఐ బి విక్రమ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఎన్నో ఏళ్ల కల ప్రజాపాలన సీఎం గారి నాయకత్వంలో నెరవేరినది

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల

ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలో 35వ వార్డ్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.

గద్వాల టౌన్ 35వ వార్డ్ చెందిన ప్రసాద్ కు మంజూరు కావడం జరిగినది . నేడు ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే గారు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది .

నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కానుకను అందజేశారు .

ఎమ్మెల్యే గారికి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ ....

నూతన ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులను తో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకోవడం జరిగినది.

గద్వాల నియోజకవర్గంలో మొదటి విడత లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగినది. దాదాపుగా 2000 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న. త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలి. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి తో సాధ్యమైనది అని పేర్కొన్నారు.

ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహాలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహాలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా అపోహ పడవద్దండి. రెండో విడతలో త్వరలో కూడా అర్హులైన లబ్ధిదారులు కు మంజూరు ఏవిధంగా కృషి చేస్తామని తెలిపారు.

ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కి గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కి గద్వాల నియోజకవర్గ ప్రజలందరి తరపున ధన్యవాదాలు .....

ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ ...

ఎన్నో ఏళ్ళు గా మా సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి మాకు చాలా సంతోషంగా ఉన్నది మేము ఎల్లప్పుడూ సీఎం కి మంత్రి కి మా ఎమ్మెల్యే గారికి ఋణపడి ఉంటామని వారికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ కౌన్సిలర్ బాబర్, మాజీ కౌన్సిలర్స్ తుమ్మల నరసింహులు మహేష్ నాయకులు , వంట భాస్కర్, గోవిందు,కురుమన్న, నాగేంద్ర యాదవ్ , సంగాల నర్సింహాలు , ధర్మనాయుడు, మోబిన్, అన్వర్, వీరేష్, కిట్టు,వెంకటేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

- రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్ల పంపిణీ
- మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా నైపుణ్యాలు పెంచుకోవాలి: బీరెల్లి పరమేష్




సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఆగస్టు 20 2026: ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏన్కూరు మండల ఫోటోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో బుధవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్లు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏన్కూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు సంఘం ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని సేవా కార్యక్రమంతో నిర్వహించడం పట్ల పలువురు అభినందించారు.

ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షుడు బీరెల్లి పరమేష్ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం రోజురోజుకూ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ప్రతి ఫోటోగ్రాఫర్ ఆధునిక సాంకేతికతపై అవగాహన పెంచుకుని, వృత్తి నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని సూచించారు.

ఫోటోగ్రాఫర్లు పరస్పర సహకారంతో కలిసికట్టుగా ముందుకు సాగాలని, వృత్తిపరంగా ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఫోటోగ్రఫీని కేవలం ఉపాధి మార్గంగా కాకుండా కళాత్మకమైన వృత్తిగా భావించి దాని గౌరవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఫోటోగ్రాఫర్‌పై ఉందన్నారు. కార్యక్రమంలో ఏన్కూరు మండల ఫోటోగ్రాఫర్ల సంఘం నాయకులు, సభ్యులు, ఫోటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

## MLA గారి చేతుల మీదిగా రాజ చెక్ అందజేత.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 19.ఈ రోజు వలిగొండ మండలం నాతాళ్ళగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త శ్రీ మస్కు బుచ్చయ్య గారి కుమారునికి వారం రోజుల క్రితం నిమ్స్ హాస్పిటల్ హైద్రాబాద్ లో సర్జరీ అయినది కావున, సహృదయనేత మన ప్రియతమ నాయకులు భువనగిరి శాసన సభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు 2 లక్షల 50 వేల రూపాయల రాజ చెక్ ఇవ్వడం జరిగింది , బుచ్చయ్య కుటుంబ సభ్యులు మన మీరా గారికి ధన్యావాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉలిపే మల్లేశం , మాజీ వీరాజ ఉద్దగిరీ భాస్కర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మస్కు నరసింహ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉద్దగిరి శంకరయ్య, కాంగ్రెస్ నాయకులు కాసుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

## జయహో బీసీ

ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో సామాజిక న్యాయం దిశగా మరోసారి చారిత్రాత్మక అడుగు పడింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం, స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతుల (బీసీ) రిజర్వేషన్లను గణనీయంగా పెంచేందుకు ఆమోదం తెలిపింది. గ్రామీణ స్థానిక సంస్థల్లో (ఆర్ఎల్‌బీలు) బీసీలకు 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో (యూఎల్‌బీలు) 33.33 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నది కేబినెట్ నిర్ణయం. ప్రస్తుతమున్న 24.15 శాతంనుంచి ఇది భారీ పెరుగుదల. ఈ నిర్ణయాన్ని ప్రకటిస్తూ శాసనసభలో ముఖ్యమంత్రి నాయుడు మాట్లాడినప్పుడు, సభ మొత్తం "జయహో బీసీ" నినాదాలతో మార్మోగింది. 2024 ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఇచ్చిన కీలక హామీలలో ఇదొకటి. దాన్నిప్పుడు వాస్తవరూపంలోకి తెచ్చిన కూటమి ప్రభుత్వాన్ని హర్షించక తప్పదు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో ఎలాంటి మార్పూ ఉండదని, అవి యథాతథంగా కొనసాగుతాయని కేబినెట్ స్పష్టం చేయడం, ఈ నిర్ణయం ఇతర సామాజిక వర్గాల హక్కులకు భంగం కలిగించకుండా, కేవలం బీసీలకు అదనపు ప్రాతినిధ్యం కల్పించే దిశగానే రూపొందించారన్నది స్పష్టం. దీంతోపాటు, పట్టణ స్థానిక సంస్థల్లో మేయర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్లను ఇకపై ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకోవాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. ఇది స్థానిక పరిపాలనలో ప్రజాస్వామ్య ప్రక్రియను మరింత బలోపేతం చేసే చర్య అనడానికి ఏమాత్రం సందేహాలు అక్కర్లేదు.

బీసీల సాధికారత దిశగా చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం కొత్తది కాదు, ఇది దశాబ్దాల నాటి స్థిరమైన రాజకీయ నిబద్ధతకు కొనసాగింపు. బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించే విధానాన్ని తొలిసారిగా ప్రవేశపెట్టింది తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు హయాంలోనేనని నాయుడు గుర్తు చేసుకున్నారు. అనంతరం తన సొంత పాలనా కాలంలో పంచాయతీరాజ్ చట్టం కింద ఈ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచినట్టు చెప్పుకొచ్చారు. బీసీలు రాష్ట్ర జనాభాలో 50.42 శాతం ఉన్నారని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, గ్రామీణ మౌలిక సదుపాయాలు, వ్యవసాయం, సంప్రదాయ కళాకారుల రంగాలకు వారు అందిస్తున్న తోడ్పాటు అమూల్యమని నాయుడు కొనియాడారు. "బీసీలు వెనుకబడినవారు కాదు.. తగిన అవకాశాలు దక్కకపోవడం వల్లే వెనుకంజలో ఉండిపోయారు" అని నాయుడు స్పష్టం చేసిన తీరు.. ఇది కేవలం రాజకీయ ప్రకటన మాత్రమే కాదు, రిజర్వేషన్ల వెనుక ఉన్న సైద్ధాంతిక దృక్పథాన్ని ప్రతిబింబించేదే. బీసీ కమ్యూనిటీల సంప్రదాయ నైపుణ్యాలను ఆధునిక సాంకేతికతతో మిళితంచేసి, వారిని అంతర్జాతీయ మార్కెట్లలో మరింత చురుగ్గా భాగస్వాములను చేయాలని, బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలను నైపుణ్య కేంద్రాలుగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వం లక్ష్యం. విద్య, నైపుణ్యం, ఉద్యోగం, వ్యవస్థాపకత, రాజకీయ ప్రాతినిధ్యం -ఈ ఐదు అంశాల్లో బీసీలకు మెరుగైన అవకాశాలు కల్పించాలన్నది ప్రభుత్వ విస్తృత దార్శనికత! జీవన ప్రమాణాల మెరుగుదల, ఆర్థిక అసమానతల తగ్గింపు, సామాజిక పురోగతివంటి ప్రమాణాలతో అభివృద్ధిని కొలవాలన్న ప్రభుత్వ దృక్పథం, రిజర్వేషన్లను కేవలం రాజకీయ సాధనంగా కాకుండా, సమగ్ర సాధికారతా సాధనంగా చూస్తున్నట్టు స్పష్టం చేస్తోంది.

ఈ నిర్ణయం అమలుకు అవసరమైన పరిపాలనా సంస్కరణలను కూడా ప్రభుత్వం సమాంతరంగా చేపట్టడం గమనార్హం. రాష్ట్రంలో జిల్లా పరిషత్‌ల సంఖ్యను ప్రస్తుతమున్న 13నుంచి 28కి పెంచాలని కేబినెట్ నిర్ణయించింది. ఇటీవల చేపట్టిన జిల్లాల పునర్వ్యవస్థీకరణకు అనుగుణంగా కొత్త జిల్లా పరిషత్‌లను ఏర్పాటు చేసేందుకూ సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేయడం, కేంద్రంనుంచి రావాల్సిన నిధులు స్థానిక సంస్థలకు సజావుగా అందేలా చూడటం కూడా ఈ నిర్ణయాల వెనుక ఉన్న ఆచరణాత్మక ఆలోచనగా కనిపిస్తోంది. ఎందుకంటే, స్థానిక సంస్థల ఎన్నికలు జాప్యం కావడంవల్ల కేంద్ర నిధుల విడుదలలో జాప్యం జరిగే అవకాశం ఉంటుంది. ఇది గ్రామీణ, పట్టణ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. అందుకే, రిజర్వేషన్ల పెంపుతోపాటు ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేయడం ద్వారా, స్థానిక పాలనా వ్యవస్థను సత్వరమే క్రియాశీలం చేయాలన్న ప్రభుత్వ చిత్తశుద్ధిని ఈ నిర్ణయాలు ప్రతిబింబిస్తున్నాయి. మేయర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్ల ప్రత్యక్ష ఎన్నిక విధానం కూడా, స్థానిక పరిపాలనలో పార్టీ అంతర్గత రాజకీయాలకు బదులు, ప్రజల నేరుగా ఎన్నుకునే హక్కుకు ప్రాధాన్యమివ్వడం జవాబుదారీతనాన్ని పెంచే చర్యే.

మొత్తంమీద చూస్తే, బీసీ రిజర్వేషన్ల పెంపు అనేది కేవలం ఒక సంఖ్యాపరమైన మార్పు కాదు.. సామాజిక న్యాయం దిశగా, రాజకీయ అధికారంలో సమాన భాగస్వామ్యం దిశగా నిర్ణయాత్మక ముందడుగు. 34 శాతం రిజర్వేషన్ అంటే కేవలం ఒక సంఖ్య మాత్రమే కాదు, అది నిర్ణయాధికారంలో వాటా, సమాజంలో సముచిత గుర్తింపు అని నాయుడు అభివర్ణించడం ఇందుకు నిదర్శనం. అంతకుముందు ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను నామమాత్రంగా మార్చి, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని నాయుడు విమర్శించడం, ప్రస్తుత నిర్ణయం ద్వారా ఆ లోటును పూడ్చాలన్న సంకల్పాన్ని స్పష్టం చేస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీని కేవలం మాటలకే పరిమితం చేయకుండా, నిర్దిష్ట కాలవ్యవధిలో కేబినెట్ నిర్ణయం ద్వారా ఆచరణలో పెట్టడం, పాలనలో పారదర్శకత, జవాబుదారీతనానికి నిదర్శనం. బీసీ సముదాయాలు రాష్ట్ర జనాభాలో సగానికిపైగా ఉన్న నేపథ్యంలో, స్థానిక పాలనలో వారికి తగిన ప్రాతినిధ్యం లభించడం, గ్రామీణ, పట్టణాభివృద్ధి ప్రణాళికల్లో వారి గొంతుక మరింత బలంగా వినిపించేందుకు దోహదపడుతుంది. రాజ్యాంగపరమైన, న్యాయపరమైన హద్దుల్లోనే ఈ నిర్ణయం తీసుకున్నామని ప్రభుత్వం స్పష్టం చేయడం, భవిష్యత్తులో ఈ రిజర్వేషన్లు న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కోకుండా స్థిరంగా కొనసాగే అవకాశాన్ని పెంచుతుంది. మొత్తంగా, ఈ నిర్ణయం రాష్ట్రంలో సామాజిక న్యాయాన్ని బలోపేతం చేయడమే కాకుండా, స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేసి, గ్రామీణ, పట్టణ పాలనను మరింత ప్రజాస్వామ్యబద్ధంగా, జవాబుదారీగా తీర్చిదిద్దే దిశగా ఒక కీలక ముందడుగుగా చరిత్రలో నిలిచిపోనుంది. చారిత్రక నిర్ణయమైన సామాజిక న్యాయాన్ని మాటలనుంచి చేతల్లోకి తెచ్చిన కూటమి ప్రభుత్వానికి 'జయహో' చెప్పక తప్పదు!

# తాలిబన్ దోస్తీకి ఇరాన్ అడ్డు!



అమెరికా బలగాలు 2001లో తరిమికొట్టిన తర్వాత, తాలిబన్ రెండోసారి అఫ్గానిస్తాన్‌ను హస్తగతం చేసుకుని భారత స్వాతంత్ర్య దినోత్సవం నాడు (ఆగస్టు 15) ఐదేళ్లు పూర్తి చేసుకుంది. 1996లో పాకిస్తాన్ క్రియాశీల మద్దతుతో కాబూల్‌ను తొలిసారి స్వాధీనం చేసుకున్న తాలిబన్‌కు, అప్పట్లో సౌదీ అరేబియా, యూఏఈలు మాత్రమే గుర్తింపు ఇచ్చాయి. అహ్మద్ షా మసూద్ నేతృత్వంలోని నార్తర్న్ అలయెన్స్‌కు సైనిక, రాజకీయ మద్దతు ఇస్తూ భారత్, ఇరాన్ తాలిబన్ పెరుగుదలను వ్యతిరేకించాయి. 20 ఏళ్ల అమెరికా సైనిక ఉనికి తర్వాత, 2020 ఫిబ్రవరిలో దోహాలో తాలిబన్‌తో షరతులతో కూడిన శాంతి ఒప్పందంపై ట్రంప్ తొలి పాలనా కాలంలో సంతకం జరిగింది. బలగాల ఉపసంహరణను బైడెన్ హడావిడిగా అమలు చేయడంతో, అష్రఫ్ ఘనీ ప్రభుత్వానికి ప్రజా మద్దతు వేగంగా కుప్పకూలింది, 2021 ఆగస్టు 15న తాలిబన్ మళ్లీ అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు ఐదేళ్ల తర్వాత, తాలిబన్ పాలనలో అఫ్గానిస్తాన్ దేశీయంగా తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటోంది. ఆంక్షలు, అంతర్జాతీయ బ్యాంకింగ్ వ్యవస్థ నుంచి బహిష్కరణ కారణంగా ఆర్థిక వ్యవస్థ కుంటుపడుతోంది. 2025 అక్టోబర్ నుంచి పాకిస్తాన్‌తో కీలక సరిహద్దు మార్గాలు మూసుకుపోగా, ఫిబ్రవరి 2026 నుంచి బహిరంగ ఘర్షణలతో పరిస్థితి మరింత దిగజారింది. పాకిస్తాన్ వైమానిక దాడుల్లో దాదాపు 500మంది పౌరులు మరణించారు. ఫిబ్రవరి 28 నుంచి కొనసాగుతున్న ఇరాన్ యుద్ధం, ఇరాన్ మీదుగా అఫ్గానిస్తాన్ కమ్యూనికేషన్ మార్గాలనూ దెబ్బతీసింది. విదేశీ మానవతా, అభివృద్ధి సాయం 2020లో 400 కోట్ల డాలర్ల నుంచి 2025లో 120 కోట్ల డాలర్లకు పడిపోయింది. ఇరాన్, పాక్‌నుంచి తిరిగి పంపిన 40 లక్షలకుపైగా శరణార్థులు మొత్తం జనాభాలో 10 శాతం అదనపు భారంగా మారారు.

అయితే, ఆర్థిక, వ్యూహాత్మక సవాళ్లు ఉన్నప్పటికీ, దశాబ్దాల ఉగ్రవాదం అనంతరం తాలిబన్ స్థిరత్వాన్ని, దేశీయ శాంతిని నెలకొల్పగలిగిందని 'ది ఎకనామిస్ట్' పత్రిక విశ్లేషిస్తోంది. తమ మొదటి పాలనా కాలం (1996-2001)తో పోలిస్తే ఇప్పుడు "ఆధునిక రాజ్యాన్ని" మెరుగ్గా నడుపుతున్నారని అది పేర్కొంది -ఘనీ పాలనలో పనిచేసిన సివిల్ సర్వెంట్లలో చాలామంది తొలగించబడకుండా కొనసాగడం, పరిపాలనా కొనసాగింపునకు ఒక కారణం. అయితే, తాలిబన్ ప్రధాన దేశీయ సమస్య మహిళలపట్ల వారి సిద్ధాంతపరమైన వైఖరి నుంచే ఉద్భవిస్తోంది. మహిళలు స్వతంత్రంగా వ్యవహరించడం, ప్రయాణించడం, చదువుకోవడం, పనిచేయడం వంటి హక్కులను నిరాకరిస్తూ 160కి పైగా డిక్రీలు జారీ చేశారు. ఐరాస మహిళా విభాగం 5వేలమంది అఫ్గాన్లను సర్వే చేసిన ఇటీవలి నివేదిక ప్రకారం, 2021 ఆగస్టుకు ముందుతో పోలిస్తే తమ పరిస్థితి దిగజారిందని 55 శాతం పురుషులు, 65 శాతం మహిళలు భావిస్తున్నారు. మహిళలు వైద్యులుగా చదువుకునే అవకాశం లేకపోవడంతో మహిళా వైద్యుల కొరత పెరిగి, మహిళలకు వైద్య సదుపాయాల లభ్యత తగ్గుతోంది. 12 ఏళ్లు దాటిన బాలికలు పాఠశాలకు వెళ్లడంపై నిషేధం, వారి భవిష్యత్తును మరింత అంధకారంలోకి నెట్టేస్తోందని యునెస్కో పేర్కొంది. జులైలో షియా, తాజిక్ జనాభా అధికంగా ఉన్న హెరాత్‌లో "విద్య, పని, స్వేచ్ఛ" నినాదాలతో నిరసనలు చెలరేగాయి. తాలిబన్ ప్రభుత్వం ఏకశిలా సదృశం కాదు, అనేక వర్గాలున్నా, కాందహార్ కేంద్రంగా ఉన్న సుప్రీం లీడర్ షేక్ హైబతుల్లా అఖుంద్జాదా అధికారాన్ని కేంద్రీకృతం చేసుకున్నారు. మైనింగ్ నుంచి వచ్చే అనధికారిక ఆదాయంతో 8వేలమంది విధేయులైన బలగాన్ని నిర్మించుకున్నారు. దీంతో సమీప భవిష్యత్తులో పాలనలో సరళీకరణ జరిగే అవకాశం తక్కువగానే కనిపిస్తోంది.

భూపరివేష్టిత దేశంగా, తన ఇరుగుపొరుగు దేశాలైన ఇరాన్, పాకిస్తాన్‌లతో అఫ్గానిస్తాన్ సంబంధాలు అత్యంత కీలకం. తాలిబన్ మొదటి పాలనా కాలంలో షియా హజారాలపై దురాగతాలు, కొందరు ఇరాన్ దౌత్యవేత్తల హత్యలు, నార్తర్న్ అలయెన్స్‌కు ఇరాన్ మద్దతు ఇచ్చిన చరిత్ర ఇరాన్‌తో సంబంధాలను దెబ్బతీశాయి, రెండు దేశాలు దాదాపు యుద్ధానికి దిగే పరిస్థితి కూడా వచ్చింది. అమెరికా బలగాల ఉపసంహరణ అనంతరం, ఉగ్రవాద సంస్థ ఐఎస్-కేపీని అణచివేయడంలో ఇరు దేశాల ప్రయోజనాలు ఏకమయ్యాయి. పాకిస్తాన్‌తో సంబంధాలు దెబ్బతిన్న తర్వాత అఫ్గానిస్తాన్‌కు వాణిజ్యం, సరఫరాలకు ఇరాన్ మార్గం కల్పించింది. తాలిబన్ ప్రభుత్వాన్ని అధికారికంగా గుర్తించకుండానే ఇరాన్ చురుకైన దౌత్య సంబంధాలను కొనసాగిస్తోంది. భారత్-తాలిబన్ సంబంధాలు కూడా ఇలాంటి చక్రాన్నే అనుసరించాయి. తాలిబన్ మొదటి పాలనా కాలంలో ఐసీ-814 హైజాకింగ్‌లో వారి పాత్ర, 2008లో కాబూల్‌లోని భారత రాయబార కార్యాలయంపై ప్రాణాంతక దాడి, భారత్‌ను లక్ష్యంగా చేసుకున్న ఐఎస్ఐ-ప్రేరేపిత సంస్థల ఉగ్రవాద శిక్షణా శిబిరాల గురించి భారత్ ఆందోళన చెందింది. అమెరికా, దాని మిత్రదేశాలు తాలిబన్‌ను తరిమికొట్టి అఫ్గానిస్తాన్‌ను ఆక్రమించినప్పుడు భారత్ ఊపిరి పీల్చుకుంది. అయితే, తాలిబన్ 2.0, డ్యూరాండ్ రేఖపై పాకిస్తాన్‌తో అఫ్గానిస్తాన్ చారిత్రక ఉద్రిక్తతను పునరుద్ధరించింది. ఈ కృత్రిమ సరిహద్దు రెండు దేశాల పష్తూన్ తెగలను వేరు చేస్తుంది. పాకిస్తాన్ భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకునే తెహ్రీక్-ఎ-తాలిబన్ పాకిస్తాన్ (టీటీపీ) ఫైటర్లకు అఫ్గానిస్తాన్ ఆశ్రయం కల్పించడం ప్రధాన చికాకుగా మారింది.

ఈ పరిణామం భారత్‌ను తాలిబన్‌వైపు మళ్లించింది.. "శత్రువుకు శత్రువు మిత్రుడు కావచ్చు" అన్న సూత్రాన్ని ధృవీకరిస్తూ. తాలిబన్ అనుసరించే దేవబందీ ఇస్లాం 1867లో భారత్‌లోనే రూపొందింది. 1967నాటికి ప్రపంచవ్యాప్తంగా 8,000 దేవబందీ పాఠశాలలు ఏర్పడ్డాయి. తాలిబన్ విదేశాంగ మంత్రి అమీర్‌ఖాన్ ముత్తాకీ 2025 నవంబర్‌లో తన తొలి భారత పర్యటనలో దేవబంద్ సెమినరీని సందర్శించడం ఇందుకు నిదర్శనం. తాలిబన్ ప్రభుత్వాన్ని అధికారికంగా గుర్తించకుండానే భారత్ ఇప్పుడు మానవతా, ఆర్థిక సాయాన్ని అందిస్తోంది. 2026-27 బడ్జెట్‌లో అఫ్గానిస్తాన్ కోసం రూ.150 కోట్లు కేటాయించింది. గత ఏడాదిగా ఢిల్లీ-కాబూల్ మధ్య ఉన్నత స్థాయి దౌత్య మార్పిడులు గణనీయంగా పెరిగాయని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఇటీవల వెల్లడించారు. కాబూల్‌లోని తన సాంకేతిక మిషన్‌ను పూర్తిస్థాయి రాయబార కార్యాలయంగా భారత్ 2025 అక్టోబర్‌లో అప్‌గ్రేడ్ చేయగా, జనవరి 2026లో తాలిబన్ నియమించిన తొలి దౌత్యవేత్త నూర్ అహ్మద్ నూర్ ఢిల్లీలోని అఫ్ఘన్ రాయబార కార్యాలయ బాధ్యతలు స్వీకరించారు - 2021 తర్వాత భారత్‌కు తాలిబన్ పంపిన తొలి దౌత్యవేత్త ఇదే. జమ్మూ కశ్మీర్‌పై భారత సార్వభౌమత్వానికి మద్దతుగా తాలిబన్ సంయుక్త ప్రకటనలో పేర్కొనడం గమనార్హం. అయితే, ఇరాన్ యుద్ధం కారణంగా ఇరాన్‌లోని చాబహార్ పోర్టు ద్వారా అఫ్గానిస్తాన్, మధ్య ఆసియాకు కొత్త అనుసంధానతను సృష్టించాలన్న భారత పెట్టుబడులకు అంతరాయం ఏర్పడింది. గల్ఫ్‌లో అమెరికా-ఇజ్రాయెల్ అక్షం వైపు భారత్ మొగ్గు చూపడం, భారత వ్యూహాత్మక విశ్వసనీయతపై ఇరాన్‌కు సందేహాలు కలిగించే అవకాశం ఉంది. అందుకే, పాకిస్తాన్ ప్రాంతీయ పాత్రను, విస్తరిస్తున్న చైనా ప్రభావాన్ని సమతుల్యం చేసుకోవడానికి కొత్త భారత్-తాలిబన్ సంబంధాలు కీలకమే అయినా, ఇరాన్ సహకారం లేకుండా అది సాధ్యం కాదు. సార్క్ సభ్యదేశంగా అఫ్గానిస్తాన్ ప్రాంతీయ స్థిరత్వానికి, ఉగ్రవాద నిరోధానికి కీలకంగా కొనసాగుతూనే ఉంటుంది. మానవ హక్కులను విస్మరించే మెజారిటేరియన్ దృక్పథం కంటే, లౌకిక, ఉదారవాద భారత్ ఈ నిమగ్నతను మరింత సమర్థంగా కొనసాగించగలదు. ■

## పనికొచ్చే పలుకు



## వెతికితే దొరికేది కాదు విల్‌పవర్

క్రమశిక్షణ -బయటినుంచి తెచ్చుకునేది కాదు, మనలోనే దాగివున్న శక్తి. దాన్ని బయటకు తేవాలంటే సరైన శరీర పరిస్థితులు అవసరం. చాలామంది "నాకు విల్‌పవర్ లేదు" అని నిందించుకుంటూ ఉంటారు. కానీ నిజం చెప్పాలంటే సమస్య మనసులో కాదు, శరీరంలోనే ఉంది. మంచి నిద్ర, బలమైన కండరాలు, రక్తంలో సమతుల చక్కెరస్థాయిలు, ప్రశాంతమైన నాడీ వ్యవస్థ -ఇవి సరిగ్గా ఉంటేనే మనసూ క్రమశిక్షణను అనుసరిస్తుంది.


ఈ సూత్రం వెనుక ఉన్న శాస్త్రీయ కారణం అర్థం చేసుకోవడం ముఖ్యం. నిద్ర సరిపోకపోతే మెదడులోని ప్రిఫ్రంటల్ కార్టెక్స్ (నిర్ణయాలు తీసుకునే భాగం) బలహీనపడుతుంది. దీంతో ఆత్మనియంత్రణ కష్టమవుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు ఒడిదొడుకులకు గురైతే, మూడ్ స్వింగ్స్, అలసట, తీవ్రమైన ఆకలి కోరికలు వస్తాయి. ఇలాంటి స్థితిలో "నో" చెప్పే శక్తి తగ్గిపోతుంది. నాడీ వ్యవస్థ నిరంతరం ఒత్తిడిలో ఉంటే, శరీరం 'ఫైట్ ఆర్ ఫ్లైట్' మోడ్‌లోనే ఉండిపోతుంది. దీర్ఘకాలిక ఆలోచన, ప్రణాళిక వేసుకునే సామర్థ్యం దెబ్బతింటుంది. అంటే, మీరు ఎంత గట్టిగా "నేను క్రమశిక్షణగా ఉంటాను" అని నిర్ణయించుకున్నా, శరీరం సహకరించకపోతే నిర్ణయం నిలబడదు.

దీన్ని వేరే కోణంలో చూస్తే -క్రమశిక్షణ అనేది కేవలం మానసిక పోరాటం కాదు, అది జీవక్రియ (మెటబాలిక్) పరిస్థితుల ఫలితం. అమెరికన్ వ్యాపారవేత్త, రచయిత జిమ్ రోన్ ఒకసారి ఇలా అన్నాడు: *Discipline is the bridge between goals and accomplishment.* అంటే, లక్ష్యాలకు, సాధనకు మధ్య ఉన్న వారధి క్రమశిక్షణే. కానీ ఈ వారధిని నిర్మించాలంటే, ముందు దాని పునాది -శరీర ఆరోగ్యం పటిష్టంగా ఉండాలి. బలహీనమైన పునాదిపై ఎంత గొప్ప వారధి కట్టాలనుకున్నా అది కూలిపోక తప్పదు.

మన తెలుగు సాహిత్యంలోనూ శరీర-మనసుల అనుసంధానాన్ని గురించి పెద్దలు చెప్పిన మాటలున్నాయి. "శరీరమాద్యం ఖలు ధర్మసాధనం" అనే సంస్కృత సూక్తి తెలుగులోనూ ప్రాచుర్యం పొందింది. అంటే, ఏ ధర్మాన్ని ఆచరించాలన్నా, ఏ లక్ష్యాన్ని సాధించాలన్నా, ముందు శరీరమే ప్రధాన సాధనం అని అర్థం. ఆరోగ్యంలేని శరీరంతో ఎంతటి సంకల్పబలం ఉన్నా అది వాస్తవరూపం దాల్చదు.

ఇప్పుడు మనం ఈ సూత్రాన్ని నిత్యజీవితంలో ఎలా అన్వయించుకోవచ్చో చూద్దాం. ముందుగా, నిద్రను ఒక ఐచ్ఛికాంశంగా కాకుండా, తప్పనిసరి పెట్టుబడిగా చూడండి. రోజుకు 7-8 గంటలు నిద్రపోతే ఆత్మనియంత్రణ శక్తిని పెంచుతుంది. రెండోది, కండరాలను బలోపేతం చేసే వ్యాయామం చేయండి. వెయిట్ ట్రైనింగ్ కేవలం శరీరాన్నే కాదు, మానసిక స్థయిర్యాన్నీ పెంచుతుంది. మూడోది, తరచూ చిన్న చిన్న భోజనాలు తీసుకుంటూ రక్తంలో చక్కెరస్థాయిలను స్థిరంగా ఉంచుకోండి. తీపి పదార్థాలు, ప్రాసెస్డ్ ఫుడ్‌ను తగ్గించండి. నాలుగోది, లోతైన శ్వాస వ్యాయామాలు, ధ్యానం ద్వారా నాడీ వ్యవస్థను ప్రశాంతంగా ఉంచుకోండి.

గుర్తుంచుకోండి -క్రమశిక్షణ కోసం మిమ్మల్ని మీరు నిందించుకోవడం మానేయండి. బదులుగా, మీ శరీరాన్ని అర్థం చేసుకుని, దానికి కావాల్సిన మద్దతు ఇవ్వండి. మీ శరీరం ఆరోగ్యంగా, సమతుల్యంగా ఉన్నప్పుడు, క్రమశిక్షణ అనేది పోరాటం కాదు, అది సహజంగా ప్రవహించే ఒక లక్షణంగా మారుతుంది.




మీ ఆర్థిక ఎదుగుదలలో 80శాతం ప్రయోజనం.. మీరు తీసుకునే 20శాతం కీలక నిర్ణయాలు, అలవాట్ల నుంచే వస్తుంది. అందుకే స్థిరంగా పెట్టుబడి పెట్టడం, ఆదాయం పెంచుకోవడం, అప్పులు తగ్గించుకోవడం లాంటి కొన్ని ముఖ్యమైన అలవాట్లను గుర్తించి, వాటిపైనే పూర్తిగా దృష్టి పెట్టండి. అన్నింటినీ ఒకేసారి మార్చడానికి బదులు.. ఈ కొన్నింటిని పక్కాగా పాటిస్తే చాలు గొప్ప ఫలితాలు సాధించవచ్చు. ఆర్థిక ఎదుగుదలకు ఇవి అత్యంత ముఖ్యం. అన్నీ కాదు, అవసరమైనవి చేయండి - అదే మిమ్మల్ని ఆర్థిక స్వేచ్ఛకు చేరుస్తుంది.

-మహాదేవ

## వింతల్లో వింతలు

## మనిషా.. యంత్రమా?



మనిషి-యంత్రం మధ్య అంతరాన్ని చెరిపేయాలన్న లక్ష్యంతో చైనా స్టార్టప్ 'ఏహెడ్‌ఫామ్' రూపొందించిన 'ఆరిజిన్ ఎం1' రోబో తల, చూసేవారికి వెన్నులో వణుకు పుట్టిస్తోంది. కొలంబియా వర్శిటీలో శిక్షణ పొందిన ఇంజినీర్ యుహాంగ్ హూ 2024లో స్థాపించిన ఈ సంస్థ, మానవ సూక్ష్మ హావభావాలను అనుకరించే రోబో తలను ఆవిష్కరించింది. సిలికాన్ చర్మం కింద 25నుంచి 42 అల్ట్రా-సైలెంట్ మైక్రో మోటార్లు కృత్రిమ కండరాలను నియంత్రిస్తూ, హావభావాలను పునఃసృష్టిస్తాయి. కనుపాపల్లో దాచిన కెమెరాలు పరిసరాలను స్కాన్ చేయగా, మైక్రోఫోన్లు, స్పీకర్లు వాయిస్ ఇంటరాక్షన్‌ను సాధ్యం చేస్తాయి. అత్యాధునిక వెర్షన్ ధర ఏకంగా 1.5 లక్షల డాలర్లు (సుమారు రూ.1.3 కోట్లు). ప్రస్తుతానికి డెస్క్‌పై పెట్టుకుని చూసుకునే ఖరీదైన ఆట వస్తువే అయినా, భవిష్యత్తులో లిప్-సింకింగ్‌ను జోడించి, పెద్ద భాషా నమూనాలతో అనుసంధానం చేయాలని, మీరు ఏం మాట్లాడారో మాత్రమే కాదు, ఎలా మాట్లాడారో కూడా అర్థం చేసుకుని స్పందించేలా తీర్చిదిద్దాలని కంపెనీ యోచిస్తోంది.




# 20శాతం సంక్షేమానికి..

## టికెట్ ధరల పెంపుపై తెలంగాణ కీలక నిర్ణయం

తెలంగాణలో సినిమా టికెట్ ధరల పెంపునకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై రాష్ట్రంలో సినిమాల టికెట్ ధరలు పెంచుకునే వెసులు బాటు కల్పిస్తూనే, ఆ పెంపు ద్వారా వచ్చే అదనపు రాబడిలో నిర్దిష్ట మొత్తాన్ని చలనచిత్ర పరిశ్రమ కార్మికుల సంక్షేమానికి కేటాయించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. తాజా మార్గదర్శకాల ప్రకారం, టికెట్ ధరల పెంపు ద్వారా వచ్చే అదనపు ఆదాయంలో సరిగ్గా 20 శాతాన్ని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నిర్వహించే ప్రత్యేక సంక్షేమ విరాళంగా తప్పనిసరిగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ నిబంధనను పకడ్బందీగా అమలు చేసే బాధ్యతను చిత్ర నిర్మాణ సంస్థలకే అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక అదనపు ఆదాయంపై వర్తించే ఈ 20 శాతం వాటాను ఎగ్జిబిటర్ల నుంచి నేరుగా నిర్మాతలే వసూలు చేయాలి. ఆ విధంగా వసూలు చేసిన మొత్తాన్ని తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఖాతాకు లేదా టీజీఎఫ్‌డీసీ ఆధ్వర్యంలో నిర్వహించే అధికారిక ఖాతాకు జమ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు ఇటీవల వచ్చిన 'అఖండ-2', 'ది రాజాసాబ్', 'మన శంకర వర ప్రసాద్ గారు పండుగకు వస్తున్నారు', అలాగే 'పెద్ది' సినిమాలకు టికెట్ ధరలను పెంచుకునేందుకు అనుమతినివ్వగా ఈ సినిమాలకు సంబంధించిన నిర్మాణ సంస్థలైన 14 రీల్స్ ప్లస్ ఎల్ఎల్‌పి, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, షైన్ స్క్రీన్స్ ఇండియా ఎల్ఎల్‌పి, మరియు వృద్ధి సినిమాస్ ఎల్ఎల్‌పిలకు రాష్ట్ర హోంశాఖ ప్రత్యేకంగా లేఖలు పంపింది. టికెట్ ధరల పెంపు ద్వారా సమకూరే అదనపు రాబడిలో 20శాతం మొత్తాన్ని సంక్షేమ నిధికి మళ్లించే ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని, తదనుగుణంగా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయా నిర్మాతలను ప్రభుత్వం ఆదేశించింది.

# శుక్రాచార్యుడిగా అక్షయ్‌ఖన్నా..

పాన్ ఇండియా స్థాయిలో సంచలనాలు సృష్టించిన 'హనుమాన్' చిత్రంతో 'ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్'కు శ్రీకారం చుట్టిన టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ, ఇప్పుడు మరో భారీ విజువల్ వండర్‌కు సిద్ధమయ్యారు. పీవీసీయూ నుంచి వస్తున్న తన తదుపరి భారీ చిత్రం 'మహాకాళి' చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటనను తాజాగా వెల్లడించారు మేకర్స్. 'ది ఎండ్ బిగిన్స్' అనే శక్తివంతమైన ట్యాగ్‌లైన్‌తో తెరకెక్కుతున్న సినిమాకు సంబంధించి ఆగస్టు 24న ఫస్ట్ గ్లింప్స్ విడుదల చేయబోతున్నట్లు ప్రశాంత్ వర్మ ప్రకటించాడు. ఇక ఈ చిత్రానికి ప్రశాంత్ వర్మ సృష్టికర్తగా వ్యవహరిస్తుండగా, పూజ కొల్లూరు దర్శకత్వం వహిస్తున్నారు. ఆర్కే దుగ్గల్ సమర్పణలో రివాజ్ దుగ్గల్ ఈ చిత్రాన్ని ఆర్కేడీ స్టూడియోస్ బ్యానర్‌పై అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ ప్రముఖ నటుడు అక్షయ్ ఖన్నా కీలక పాత్రలో నటిస్తుండగా, భూమిశెట్టి ప్రధాన టైటిల్ పాత్రలో కనిపించనున్నారు. వీరితోపాటు శ్రీయారెడ్డి, రోహిత్ సరాఫ్, ఖుష్బూ సుందర్, రాజేష్ బేడి, పోసాని మురళీ శర్మ, నాజర్, రజత్ కపూర్‌వంటి ప్రముఖ తారాగణం ఈ చిత్రంలో ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు.

మైథలాజికల్ సూపర్ హీరో జోనర్‌లో వస్తున్న సినిమాపై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. సురేశ్ రఘు సినిమాటోగ్రఫీ అందించగా, శ్రీనాగేంద్ర ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. హనుమాన్ సినిమాతో సూపర్‌హీరో కాన్సెప్ట్‌ను పరిచయం చేసిన ప్రశాంత్ వర్మ, 'మహాకాళి'తో ఏ స్థాయి విజువల్ ట్రీట్ ఇస్తారోనని సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



హాట్ స్టార్!



అలేఖ్య హారిక

# 'టాక్సిక్'.. 22న గ్రాండ్ ప్రీరిలీజ్




యష్ హీరోగా గీతు మోహన్‌దాస్ డైరెక్షన్‌లో తెరకెక్కిన చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్'. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న సినిమానుంచి చిత్ర బృందం కీలక అప్‌డేట్ ఇచ్చింది. ప్రధాన తారాగణం లుక్స్‌తో కూడిన పూర్తి పోస్టర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. కాగా, ఈ సినిమాలో నటీనటులు పోషిస్తున్న పాత్రల వివరాలు ఇలా ఉన్నాయి. చిత్రంలో యష్ 'రాయా' మరియు అతని కుమారుడు 'రూమి అలియాస్ టికెట్'గా ద్విపాత్రాభినయం చేస్తున్నారు. కియారా అద్వానీ 'నాడియా' (రూమి తల్లి)గా, నయనతార రాయా సోదరి 'గంగ' పాత్రలో నటిస్తున్నారు. ఇతర కీలక పాత్రల్లో హుమా ఖురేషి 'ఎలిజబెత్'గా, తారా సుతారియా 'రెబెక్కా'గా, రుక్మిణి వసంత్ 'మెలిస్సా'గా కనిపించనున్నారు. అలాగే అక్షయ్ ఒబెరాయ్ (టోనీ), దారెల్ డిసిల్వా (సాల్వడార్), సుదేవ్ నాయర్ (కర్మాడి), బాలాజీ మనోహర్ (ఛీర) ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక ఇంగ్లీష్ ట్రైలర్ ఈరోజు లేట్‌నైట్ విడుదల చేయనున్నారు. ప్రపంచవ్యాప్తంగా సినిమాను ఆగస్టు 26న థియేటర్లలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఇదిలావుంటే, తెలుగులో సినిమా గ్రాండ్ ప్రీరిలీజ్ ఈవెంట్‌కి మేకర్స్ ముహూర్తం ఖరారు చేశారు. ఆగస్టు 22న హైదరాబాద్ మల్లారెడ్డి యూనివర్సిటీ వేదికగా గ్రాండ్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ని చేస్తున్నట్టుగా బిగ్ అప్డేట్ అందించారు. ఇక ఈ ఈవెంట్‌కి యష్ సహా సినిమా ప్రధాన స్టార్ కాస్ట్ అంతా వస్తున్నట్టుగా సాలిడ్ ప్రోమో కట్ కూడా వదలడం విశేషం. సో ఈవెంట్ ఎలా ఉండబోతుందో చూడాలి. ఇక చిత్రానికి రవి బస్రూర్ సంగీతం సమకూర్చడం తెలిసిందే.



# వెరైటీ టైటిల్‌తో అనిల్ రావిపూడి?

టైటిల్ నుంచే సినిమాపై ఆడియన్స్‌లో ఆసక్తి పెంచుతుంటాడు దర్శకుడు అనిల్ రావిపూడి. తొలి సినిమా 'పటాస్'నుంచి చూస్తే.. ఆయన టైటిల్స్ అన్నీ ప్రత్యేకంగానే ఉంటాయి. ప్రస్తుతం ఆయన వెంకటేశ్, కల్యాణ్‌రామ్ కాంబినేషన్‌లో మల్టీస్టారర్‌ని తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకి కూడా ఆయన భిన్నమైన పేరునే నామకరణం చేసినట్టు తెలుస్తుంది. ఇది రాయలసీమ ఫ్యాక్షన్ నేపథ్యంలో సాగే కామెడీ ఎంటర్‌టైనర్ కావడంతో ఈ సినిమాకు 'బార్రెడ్డి బామ్మర్ది' అనే క్యాచీ టైటిల్‌ని అనిల్ ఖరారు చేశారట. అయితే.. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సివుంది. సంక్రాంతికి విడుదల కానున్న ఈ సినిమాలో వెంకీ సరసన కీర్తిసురేశ్ నటిస్తుండగా, కల్యాణ్‌రామ్‌కు జోడీగా కృతిశెట్టి కనిపించనున్నది. షైన్ స్క్రీన్ సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న చిత్రానికి సంగీతం జీవీ ప్రకాశ్‌కుమార్ సమకూరుస్తున్నారు.

# బగీరా మృతి.. బాధతో ఎన్టీఆర్ పోస్ట్

తన పెంపుడు కుక్క 'భగీర' మరణించిందంటూ ఎన్టీఆర్ విచారం వ్యక్తం చేశారు. దానితో ఉన్న అనుబంధాన్ని ఇన్‌స్టా వేదికగా గుర్తు చేసుకుంటూ భావోద్వేగ సందేశాన్ని పంచుకున్నారు. "భగీర.. నువ్వు నా జీవితంలోకి పెంపుడు శునకంలా వచ్చావు. కొంత కాలంలోనే మా కుటుంబ సభ్యుడిగా మారిపోయావు. ప్రేమ, విశ్వాసం, అల్లరితో ప్రతి రోజూ నా అలసటను దూరం చేశావు. ఇప్పుడు చెప్పలేని బాధను మిగిల్చి వెళ్లావు. నీ జ్ఞాపకాలు ఎప్పటికీ మాతో ఉంటాయి "అని రాసుకొచ్చారు. ఇటీవల భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న ఎన్టీఆర్ విశ్రాంతి తీసుకుంటున్నారు. పూర్తిగా కోలుకోవడానికి రెండునుంచి మూడు నెలల సమయం పట్టొచ్చని డాక్టర్లు వెల్లడించారు. ప్రస్తుతం ఆయన ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'డ్రాగన్'లో నటిస్తోన్న విషయం తెలిసిందే. ఈ సినిమా వచ్చే ఏడాది జూన్ 11న థియేటర్లలోకి రానుంది.



# అందుకే.. 'స్వదేశా'నికి వచ్చేశా

అమెరికాను వదిలి భారత్‌కు తిరిగొచ్చిన కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. ఎక్స్ వేదికగా.. అమెరికా వదిలి ఇండియా రావడానికి బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ నటించిన కల్ట్ క్లాసిక్ సినిమా 'స్వదేస్' కారణమని తెలిపాడు. "షారుఖ్ నటించిన స్వదేశ్ సినిమా చూస్తూ పెరిగాను. ఇప్పటివరకు 100సార్లకు పైగా చూసుంటాను. సినిమాలోని కొన్ని భావోద్వేగ సన్నివేశాలు నిత్యం వెంటాడేవి. మోహన్ భార్గవ (షారుఖ్) పాత్ర హరిదాస్‌ను కలవడం, తన కుటుంబాన్ని పోషించడానికి పడుతున్న కష్టాన్ని చూడటం, రైలులో ప్రయాణిస్తున్నప్పుడు బడికి వెళ్లాల్సిన చిన్నారి బాలుడు స్టేషన్‌లో నీళ్లు అమ్ముతుండటం చూసి మోహన్ కన్నీళ్లు పెట్టుకోవడం.. ఈ సన్నివేశాలు ఎంతగానో కలిచివేశాయి. సినిమా చూసిన ప్రతీసారి కన్నీళ్లు పెట్టుకుంటాను. అలా, నా గ్రామస్థుల కోసం ఏదైనా చేయాలనే బలమైన కోరిక ఉండిపోయింది. జీవితం ఎప్పుడు ఎలాంటి మలుపు తిరుగుతుందో ఎవరూ ఊహించలేరు. ఇప్పుడు నేను అమెరికా వదిలి వచ్చి స్వగ్రామం కోసం 'స్వదేస్' సినిమాలోని మోహన్‌లాగే నిజమైన సేవ చేసే అవకాశం దక్కించుకోవడం నా అదృష్టం' అని అభిజీత్ ఆనందం వ్యక్తం చేశారు. ప్రజలనుంచి లభిస్తున్న ఆదరణకు కృతజ్ఞతలు తెలుపుతూ, సమాజంలో సార్థకమైన మార్పు తీసుకురావడానికి తన సర్వశక్తులూ ఒడ్డుతానని ప్రతిజ్ఞ చేశారు.

